ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం

Telephone · 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 231 | విజయవాడ, ఫిబ్రవరి 24, 1970 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

అన్ని తరగతుల రైల్వే చార్జీల, రవాణా రేట్లు హెచ్చింపు

పార్లమెంటు సమావేశాలను ప్రారంభించడానికి వెడుతున్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి

కొత్త ప్రతిపాదనల ద్వారా అదనంగా 39 కోట్ల ఆదాయం

మూడవ తరగతి రైలుచార్జీలు అయిదు పైసలు హెచ్చింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— ఇరవయి కిలో మీటర్లకు లోపు ప్రయాణంచేసే మూడవ తరగతి రైల్వేప్రయాణీకులు ఇకనుంచి అయిదు పైసలు ఎక్కువ చెల్లించవలసి వుంటుంది. 21 కిలో మిటర్ల నుంచి 50 కిలో మీటర్ల మధ్య దూరం ప్రయాణం చేసేవారికి చార్జీలు పది పైసలు పెరుగుతాయనికూడా రైల్వే మంత్రి శ్రీ నందా లోకసభలో చెప్పారు.

మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో మూడవ తరగతి పెట్టెలలో రద్దీ తగ్గించేనిమిత్తం కనీసచార్జి ఒకరూపాయిగా చేయాలని తాము సంకల్పించినట్టు అయన చెప్పారు.

22.38 కోట్ల మిగులుతో 1970-71 రైల్వే బడ్జెట్టు

లోకసభలో కొత్త మంత్రి శ్రీ నందా చే ప్రతిపాదన

ప్లాట్‌ఫారం టిక్కెట్టు, స్లీపర్ కోచ్‌చార్జీలను పెంచుతున్నట్టు ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

నేడు లోకసభలో కొత్త రైల్వేమంత్రి శ్రీ గులారీలాల్ నందా ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్టు ప్రతిపాదనల ప్రకారం వచ్చే ఏప్రిల్ 1 వ తేదీనుంచి అన్ని తరగతుల ప్రయాణీకుల ఛార్జీలు, రవాణా ఛార్జీలు పెరుగుతాయి. ప్లాట్‌ఫారం టిక్కెట్టు ఖరీదు 20 పైసల నుంచి 25 పైసలకు పెరుగుతుంది. ఛార్జీల హెచ్చింపువల్ల మొత్తం 39 కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం రాగలదు. వచ్చే ఏడాది రైల్వే బడ్జెట్టులో 22.38 కోట్ల రూపాయల మిగులు తేలుతుందని అంచనా.

వచ్చే ఏడాదిలో రవాణా చార్జీలద్వారా మొత్తం 983 కోట్ల రూపాయలు ఆదాయం రాగలదని శ్రీ నందా అంచనా వేశారు. జనరల్ రెవిన్యూస్‌పై రైల్వే శాఖనుంచి 167.09కోట్లు బదిలీచేస్తారు.

నేడు రైల్వే మంత్రి శ్రీ నందా లోకసభలో ప్రవేశపెట్టిన 1970-71 బడ్జెట్టులో అన్ని తరగతుల రైల్వే చార్జీలు హెచ్చించబడ్డాయి.

రైల్వేలలో రవాణా చార్జీల మౌలికమైన రేట్లను కూడా హెచ్చించారు. పార్సిళ్ళ-రవాణా చార్జీలు కూడా పెంపుచేయబడ్డాయి.

ఈ ప్రతిపాదనల వల్ల రైల్వేల ఆదాయం 39 కోట్లు రూపాయలు పెరుగుతుంది.

రైల్వే చార్జీలు, రవాణాచార్జీల పెరుగుదలవల్ల 1970-71 లో రైల్వేలకు 22.38 కోట్ల రూపాయలు మిగులు తేలుతుంది.

ప్రస్తుత సంవత్సరంలో 12.55 కోట్ల రూపాయలు లోటు వుంటుందని అంచనా.

మొత్తం మీద రవాణా చార్జీలు ఇప్పటి కంటె రెండునుంచిఏడు శాతం వరకు పెరుగుతాయి. అయితే, సుదూర ప్రాంతాలకు వెళ్లే వస్తు సామగ్రి రవాణా చార్జీలు మరింత అధికంగా వున్నాయి.

మూడు వందల కిలోమిటర్ల వరకు ప్రయాణించే "సింగిల్ జర్నీ పేర్స్", బొంబాయి కలకత్తా, మద్రాసులలో నెలవారీ సీజను టిక్కెట్ల చార్జీలు మూడవ తరగతి త్రీ టైర్, టు టైర్ స్లీపర్ చార్జీలు రాజధాని, శాన్ ఎక్స్‌ప్రెస్‌ల చార్జీలు పెరుగుతాయి.

త్రీటైర్ ప్రయాణీకులకు మొదటి రాత్రికి చార్జి అయిదు రూపాయలు, ఒక రాత్రికంటె ఎక్కువ రాత్రిళ్ళు ప్రయాణిస్తే ఎనిమిది రూపాయలు, ఇప్పుడు మొదటి రాత్రికి నాలుగు రూపాయలు, ఆ తరువాత ప్రతి రాత్రికి రూపాయి చొప్పున చార్జి చేస్తున్నారు.

ఇక టు టైర్ పెట్టెలో అయితే, స్లీపర్ చార్జీలు మొదటి రాత్రికి అయిదు రూపాయలు, తరువాత ప్రతి రాత్రికి నాలుగు రూపాయలు. ప్రస్తుతం ఈ చార్జి ప్రతి రాత్రికి నాలుగు రూపాయలు.

ప్లాట్‌ఫారం టిక్కెట్టు ధర హెచ్చింపు

ఇక ప్లాట్‌ఫారం టిక్కెట్టు ధర 25 పైసలు. ప్రస్తుతం 20 పైసలు.

ఈ ప్రతిపాదనల ఫలితంగా రవాణా చార్జీల వ్యవస్థను క్రమబద్ధం చేయడం ద్వారానే 25.50 కోట్ల రూపాయలు, ప్రయాణీకుల చార్జీల హెచ్చింపువల్ల 22.25 కోట్ల రూపాయలు, ఇతర హెచ్చింపులవల్ల 2.25 కోట్ల రూపాయలు — మొత్తం 39 కోట్ల రూపాయలు అదనంగా లభించగలదని రైల్వే మంత్రి శ్రీ నందా తెలియజేశారు.

మూడవ తరగతి ప్రయాణీకుల చార్జీల (మెయిల్, ఎక్స్‌ప్రెస్, సాధారణ రైళ్ళు) హెచ్చింపువల్ల అదనంగా 8.25 కోట్ల రూపాయల ఆదాయం రాగలదని అంచనావేశారు. పై తరగతుల ప్రయాణీకుల చార్జీల హెచ్చింపువల్ల రెండు కోట్లు అదనంగా రాగలవట.

ఇక ఢిల్లీ నుంచి మద్రాసు వరకు ఎక్స్‌ప్రెస్‌లో మూడవ తరగతిలో ప్రయాణించే వ్యక్తి రు. 54—10 చెల్లించవలసి వుంటుంది ఇప్పుడు రు 50—95 మాత్రమే చెల్లిస్తున్నారు. అంటే మూడు రూపాయల అయిదు పైసలు ఎక్కువ చెల్లించాలి. అలాగే ఫస్టు క్లాసు టిక్కెట్టు చార్జి ఇప్పుడు రు 160 అయితే ఇకముందు రు. 171-50.

అభివృద్ధి కార్యక్రమాలకు రైల్వేలు నిధులను సమకూర్చవలసి వస్తుండడం ఈ హెచ్చింపు జరిగింది. దీనివల్ల సామాన్య మానవునికికాని, వ్యాపారానికి కాని, ఎలాంటి దెబ్బతగలదని శ్రీ నందా స్పష్టంచేశారు.

రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఎయిర్ కండిషన్డ్ టిక్కెటును 300 రూపాయలకు, ఎయిర్ కండీషన్డ్ చైయిర్ కారుకు నూట యాభై రూపాయలను పెంచారు. ప్రస్తుతం వీటి రేట్లు వరుసగా 280 రూపాయలు, 90 రూపాయలు ఉన్నాయి.

శాన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేసే వారికి ఎయిర్ కండిషన్డ్ అయితే 5 రూపాయలు. మొదటి తరగతికి 2 రూపాయలు, మూడవ తరగతికి ఒక రూపాయి అదనంగా వసూలుచేస్తారు.

శ్రీ నందా ప్రసంగం

నూతన స్కేలులో "ఎ", "బి" స్కేలులను కలివేయాలని, "సి" స్కేల్సును తొలగించాలని తలపెట్టినట్టు బడ్జెట్ ప్రవేశపెడుతూ శ్రీ నందా చెప్పారు. దీని ఫలితంగా ప్రస్తుతం వున్న 61 తరగతులు సుమారు 30 తరగతులకు తగ్గుతాయని అయన చెప్పారు

ప్రస్తుతం ఉన్న రవాణా చార్జీల వ్యవస్థలో మార్పులు తీసుకొస్తే ఏ వస్తువుకైనా ప్రామాణిక స్కేలు ఉంటుంది.

రవాణా చార్జీల వ్యవస్థను క్రమబద్ధం చేయడం వల్ల, 1970-71లో అదనంగా 25.5 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని శ్రీ నందా అంచనా వేశారు.

వాగన్ రేట్లను సర్దుబాటు చేయాలని కూడా శ్రీ నందా సంకల్పించారు.

ఈ విధమైన సర్దుబాట్లవల్ల అదనంగా 2 కోట్ల రూపాయలు ఆదాయంవస్తుంది.

రెండువందల కిలో మీటర్ల దూరం వంపించే వస్తువులపై ఎగుమతి చార్జీలు క్వింటాలుకు 25.50రూపాయల నుంచి 5.02 రూపాయలకు తగ్గాయి.

ఈ ప్రతిపాదనల వల్ల రవాణాచార్జీల 25.50 కోట్ల రూపాయలు, ప్రయాణీకుల చార్జీల పెంపుదలవల్ల 11.25 కోట్ల రూపాయలు, ఇతర విధాల 2.25 కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వస్తుంది.

ఈ మొత్తం మీద్వలవల్ల రైల్వేల మొత్తం ఆదాయం 1970-71 లో వెయ్యి కోట్ల రూపాయలకు మించవచ్చు. 1022 కోట్ల రూపాయలకు ఆదాయం రావచ్చు.

మూడవ తరగతి చార్జీలు పెంపడంవల్ల 8.25 కోట్ల రూపాయలు అదనపు ఆదాయం వస్తుంది. మూడవ తరగతి చార్జీలు పెంపడం వల్ల 2 కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వస్తుందని రవాణాచార్జీల ఆయన చెప్పారు

ఎన్ రవాణా చార్జీ పెంపు నెస్టెంబర్ నుంచి కొంత తగ్గించనని శ్రీ నందా చెప్పారు.

తెలంగాణా ఉద్యమం

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేయడం, తెలంగాణా ఉద్యమం చల్లబడ్డ రైల్వే రవాణాకు అంతరాయం కలిగించని, అయినప్పటికీ, దేశంలో కొన్నిచోట్ల బందులు, సత్యాగ్రహాలు జరిగినప్పటికీ 1969 అక్టోబరు నాటికి రైల్వేలు క్రితంటి సంవత్సరంకంటె నాలుగున్నర మిలియన్ల టన్నుల సరుకు అదనంగా చేరవేసినట్టు శ్రీ నందా చెప్పారు.

కాని, సెప్టెంబర్ నెలనుంచి ఈ రవాణా కొంచెం మందగించిందని ఆయన చెప్పారు.

1970 జనవరిలో కిందటి సంవత్సరం జనవరికంటె ఎగుమతి రవాణా తగ్గిందని ఆయన చెప్పారు

టిక్కెట్టులేని ప్రయాణీకులు

1969 జూన్‌లో రైల్వేల ఎకౌంట్లు సవరించినందున వల్ల టిక్కెట్టు లేని ప్రయాణీకుల శాతం ఎగిసింది పెరిగింది ఎలా

(మిగతా 4 వ పేజీలో)

మూడవ తరగతి స్లీపర్ చార్జీలు హెచ్చింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— రైల్వేశాఖ మంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు పార్లమెంటులో సమర్పించిన రైల్వే బడ్జెట్‌లో మూడవ తరగతి స్లీపర్ చార్జీలు హెచ్చించారు.

త్రీ టైర్ బర్త్‌కు మొదటి రాత్రి అయిదు రూపాయలు, ఒక రాత్రికి మించితే 8 రూపాయలు వసూలు చేయాలని అంచనావేస్తారు. ప్రస్తుతం మొదటి రాత్రికి నాలుగు రూపాయలు, ఆపైన ప్రతి రాత్రికి ఒక రూపాయి చొప్పున వసూలు చేస్తున్నారు

టు టైర్ బెర్త్‌కు మొదటిరాత్రికి అయిదు రూపాయలు, ఆ తరువాత ప్రతి రాత్రికి నాలుగు రూపాయలు వసూలు చేస్తారు. ప్రస్తుతం ఈ చార్జీ ప్రతి రాత్రికి 4 రూపాయలు వసూలు చేస్తున్నారు.

తెలంగాణా ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం, లాఠీచార్జీ

హైదరాబాదులో స్మారకచిహ్నం శంకుస్థాపన సందర్భంగా మేయర్ ప్రభృతుల అరెస్టు

నేడే జంటనగరాలలో బంద్‌కు ప్రజాసమితి పిలుపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 23—

హైదరాబాద్‌లో పోలీసు కంట్రోల్ రూమ్ సమీపంలో నేటి ఉదయం తెలంగాణా ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి, లాఠీఛార్జీ చేశారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించారన్న నేరంపై హైదరాబాద్ మేయర్ శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ, శాసన సభ్యుడు శ్రీ మానిక్‌రావులను పోలీసులు అరెస్టు చేశారు.

నగర మేయర్ శ్రీ లక్ష్మీనారాయణ, దాదాపు ఫర్లాంగు పరిధిలో చుట్టుముట్టి నిలబడివున్న పోలీసులను తప్పించుకొని కారులో గన్‌పార్క్‌చేరి మృతవీరుల స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేశారు.

మేయర్ ఏ వైపునుంచి వస్తారో అనుకుంటూ పార్కుకు ఆవల పార్కును సమీపించే మార్గాలన్నిటిని వందలాది పోలీసులు బాడుతూతిర్చి కాపలా కాస్తున్నారు.

పార్కుదగ్గర మాత్రం అయిదుగురు మంది కంటె ఎక్కువలేరు. పదిగంటలకు పది నిమిషాల ముందు మేయర్ ఎక్కి తిరిగే పురపాలక సంఘం కారు రెండుసార్లు నాంపల్లి వైపునుంచి పతేమైదాన్ క్లబ్బువైపు వచ్చి వూరికినే తిరిగిపోవడం జరిగింది. ఆ కారును చూసి అక్కడ చేరిన వందలాది జనం జై తెలంగాణా నినాదాలు చేశారు.

తరువాత సుమారు ఎడెన్నరకు అదే కారు అదే వైపు రావడం జరిగింది. లోపల ఎవరున్నారో పోలీసులు ఊహించలేకపోయారు. అదే సమయంలో అక్కడ చేరిన జనం హఠాత్తుగా రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. పోలీసులు వారిని ఎదుర్కొంటున్నారు. ఈ గందరగోళంలో ఎవరు తీసివేశారోగాని రోడ్డుమీద అడ్డంగా పెట్టిన తారుడబ్బాలను తీసివేశారు.

ఇది ఎవరూచూడలేదు. రాళ్ళువిసరుతున్న ప్రజలను పోలీసులు ఎదుర్కొంటూవుండగా, డబ్బాలు తప్పించిన వెంటనే కారు మేయర్ కారుదూసుకొంటూ వెళ్ళిపోయింది. దాని వెంటనే మరోకారు కాస్త దూసుకుంటూ పోయాయి.

మేయర్‌పార్కు దగ్గర దిగేసరికి అక్కడ వున్న కొద్దిమంది పోలీసులు ఆయనను అటకాయించారు. మేయర్ వారిని తోసుకొంటూ పార్కులో ప్రవేశించారు.

ఈ సందర్భంగా నగర్ మేయర్ శ్రీలక్ష్మీనారాయణతో పాటు ఎదముగురిని అదుపులో తీసుకోవడం జరిగిందని నగర పోలీసు కమిషనర్ తెలియజేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి

ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ టి. గోవిందసింగ్, శాసనసభ్యులు శ్రీ యు తు లు మానిక్‌రావు, ఎమ్. ఎమ్. హషీమ్, టి. అంజయ్య డాక్టర్ నాయక్ ప్రభృతులు పోలీసులను తప్పించుకొని శంకుస్థాపన ఉత్సవంలో పాల్గొన్నారు.

ఉత్సవంలో పాల్గొన్న నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని కంట్రోల్‌రూము వైపు తీసుకువెడుతూవుండగా కంట్రోలు రూముకు వంద గజాల అవతల చేరిన జన సమూహం పోలీసులపై రాళ్ళు రువ్వడం ప్రారంభించారు.

పోలీసులు లాఠీలు పుచ్చుకొని జనసమూహాన్ని చెదరగొట్టడానికి ప్రయత్నిస్తూవుండగా డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు కారు దిగి ప్రజలను వెనుకకు వెళ్ళవలసిందిగా కోరుతూ వారిని అదుపుకి ప్రయత్నించారు.

ప్రజాసమూహం నాయకులను తమ భుజాలపైకి ఎత్తుకుని తమతో కలుపుకొని తీసుకుపోవడం జరిగింది.

తెలంగాణా మృతవీరులస్మారకచిహ్నాన్ని శాసనసభ భవనాలముందువున్న గన్‌పార్క్‌లో ఏర్పాటుచేయాలని పురపాలక సంఘం చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం తిరస్కరించింది. అయినప్పటికి ఆ చిహ్నానికి నగర మేయర్ శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు.

దానిని నిషేధిస్తూ నగరకమిషనర్ ఉత్తరువు జారీచేసి గత రాత్రినుంచి తమ అధీనంలోకి తీసుకొని అక్కడ సాయుధ పోలీసులను కాపలావుంచారు. గన్‌పార్క్‌కు వెళ్ళే దారులన్నింటిని మూసివేశారు. అటువైపు శాసనసభ భవనాలవద్ద, ఇటు బషీర్‌బాగ్ వైపు వెళ్ళే రోడ్డువద్ద తెల్లవారుజామునుంచి శకటాలుగాని, మనుషులుగాని తిరగకుండా నిలిపివేశారు.

రోజూ పది గంటలకు సందడిగా వుండే ఆ ప్రదేశం ఈ రోజు నిర్మానుష్యంగావుంది. ఎక్కడ చూచినా పోలీసులు కనబడుతున్నారు.

ఏమి జరుగుతుందో. మేయర్ శంకుస్థాపన చేయగలరా లేదా అన్న ఉత్కంఠత ఎల్లెడలా కనబడింది.

బస్సులపై రాళ్ళు

నగరంలో కోఠీవద్ద, పతేమైదాన్ దగ్గర కొన్ని బస్సులపై ప్రదర్శకులు రాళ్ళు వేసినట్టు తెలుస్తున్నది. పదిగంటల తరువాత ఒక అరగంటసేపు ముఖ్యమైన రూట్లలో బస్సుల రాకపోకలు నిలిపివేశారు.

నేటి ఉదయం మృతవీరుల స్మారక చిహ్నం శంకుస్థాపన సందర్భంగా అరెస్టు అయినవారిలో శాసనసభ్యుడు శ్రీ మానిక్ రావు, కౌన్సిలర్ శ్రీ ఇ. వి. పద్మనాభన్, ధర్మపాల్‌నారాయణ, నాళం కృష్ణ, ఎల్లయ్య, వి. స్వామి ప్రజాసమితి నగరశాఖ అధ్యక్షుడు రాష్ట్ర గవర్నర్‌కు ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ బి. కె. నాయక్, ఆయన సతీమణి, ప్రభృతులు వున్నారు.

డాక్టర్ చెన్నారెడ్డిని నిర్బంధంలోనికి తీసుకోలేదని పోలీసులు చెప్పారు.

పోలీసులచే లాఠీచార్జీ

శంకుస్థాపన ఉత్సవం జరిగిన ప్రదేశం వద్ద పోలీస్ కంట్రోల్‌రూమ్‌కి కొద్దిదూరంలో గుమికూడిన ప్రజాసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

అంతకుముందు తీవ్రంగా లాఠీచార్జీ చేశారు. జనసమూహాన్ని అదుపుచేయడం సాధ్యం కానందున బాష్పవాయు ప్రయోగం ప్రారంభించారు.

పోలీసులపై రాళ్ళు రువ్వుతున్న ప్రదర్శకులు భాష్పవాయు ప్రయోగం జరగగానే ప్రక్కనే వున్న ఫూల్‌బాగ్‌లోకి పరుగెత్తారు. అక్కడ కూడా పోలీసులు భాష్పవాయు ప్రయోగం జరిపారు.

నౌబత్‌పహాడ్ నుంచి వందలాది ప్రజలచే ఉత్సవం సందర్శన

సమీపంలోవున్న నౌబత్ పహాడ్ పైకి ఎక్కి వందలాది ప్రజలు శంకుస్థాపన ఉత్సవాలను సందర్శించారు.

అక్కడనుంచి వారుచేసిన జై తెలంగాణా నినాదాలు క్రింద ఉత్సవ ప్రదేశం వరకు వినిపించాయి. తరువాత పోలీసులు కొండపైకి ఎక్కివారిని చెదరగొట్టారు.

తెలంగాణా ప్రదర్శకులు రాళ్ళు రువ్విన ఫలితంగా నగరంలో మొత్తం 20 బస్సులకు అద్దాలు పగిలి పోయినట్టు తెలుస్తున్నది.

ఈ సందర్భంగా నలుగురు డ్రైవర్లకు గాయాలు తగిలినట్టు ఆర్. టి. సి. అధికారి ఒకరు తెలియజేశారు.

స్మారకచిహ్న నిర్మాణ కార్యక్రమం

గన్‌పార్క్‌లో నేడు శంకుస్థాపన జరిగిన మృతవీరుల స్మారక చిహ్న నిర్మాణ కార్యక్రమంలో ఈ నెల 26వ తేదీ నుంచి రోజుకు ఇదుపుడు కౌన్సిలర్స్ పార్టీలు పాల్గొంటారని తెలుస్తున్నది.

ఈ మేరకు కౌన్సిలర్లు శ్రీ లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశమై నిర్ణయించినట్టు కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ టి. గోవింద సింగ్ తెలియజేశారు.

నేడే బంద్ జరపాలని ప్రజాసమితి పిలుపు

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో రేపు బంద్ జరపాలని తెలంగాణా ప్రజాసమితి నేడు పిలుపు నిచ్చింది.

మేయర్ ప్రభృతుల అరెస్టును నిరసనగా ఈ బంద్ జరపాలని నిర్ణయించినట్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి ప్రకటించారు.

(మిగతా 4 వ పేజీలో)

1970-71కి మైసూర్ బడ్జెట్

15 కోట్ల 48 లక్షల లోటుతో సమర్పణ

బెంగుళూరు, ఫిబ్రవరి 23—1970-71వ సంవత్సరానికి రెవిన్యూ వద్దుల కింద 15 కోట్ల 48 లక్షల రూపాయల లోటు గల బడ్జెటు నేడు మైసూర్ శాసనసభలో ప్రవేశపెట్టబడింది.

ఈ బడ్జెట్ అంచనాల ప్రకారం ఆదాయం 233 కోట్ల 47 లక్షలు. ఖర్చు 248 కోట్ల 95 లక్షలు.

మొత్తంమీద ఈ సంవత్సరం లోటు 11 కోట్ల 16 లక్షలు.

రైలు రేట్ల పెంపుదలకు లోకసభ సభ్యుల నిరసన

ప్రభుత్వపు సోషలిస్టు నినాదాల బండారాన్ని బడ్జెట్ బయటపెడుతున్నదని మధోక్ విమర్శ

1970-71 న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

వ సంవత్సరపు రైల్వే బడ్జెట్‌లో ప్రయాణీకుల ఛార్జీలను-ముఖ్యంగా మూడవతరగతి ఛార్జీలను, రవాణారేట్లను పెంచుతూ ప్రతిపాదనలు చేసినందుకు పార్లమెంటులో పలువురు ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

సామాన్య ప్రజానీకానికి పాటుపడుతున్నట్టు ప్రమాణాలు చేస్తున్న ప్రభుత్వం రవాణా ఛార్జీలు, ప్రయాణ టిక్కెట్ల రేట్లను పెంచడం సమంజసం కాదని ఇండి పెండెంట్ సభ్యుడు శ్రీ జె. బి. కృపలానీ విమర్శించారు.

జనసంఘం సభ్యుడు శ్రీ బలరాజ్ మధోక్ మాట్లాడుతూ ఇది ప్రజలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని, ప్రభుత్వ నాయకులు చేసే సోషలిస్టు నినాదాలలోని బండారాన్ని

(మిగతా 4 వ పేజీలో)

1970 ఫిబ్రవరి 24 మంగళవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర మాఘ బ॥ తదియ
తదియ: రా॥ 7-34 హస్త: రా॥ 5-39
వర్జ్యం: ప॥ 12-49 నుంచి 2-33 వరకు

* * *

1970 ఫిబ్రవరి 25 బుధవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర మాఘ బ॥ చవితి
తదియ: రా॥ 8-39 చిత్త: పూర్తి
వర్జ్యం: ప॥ 2-08 నుంచి 3-50 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఇండియా, అరబ్ దేశాలు

రబాత్ సమావేశంలో తాను పొందిన పరాభవం తర్వాత ఇండియాకు అరబ్ దేశాల పట్ల మోజు తగ్గుతున్నదా?

అరబ్, ఇజ్రాయెలీ సంఘర్షణలో ఇండియా ఇంతవరకు అరబ్ దేశాలను నిర్ణీబంధంగా సమర్థిస్తున్నది. ఇజ్రాయెల్‌ను అంతే నిర్హేతుకంగా వ్యతిరేకిస్తున్నది.

అరబ్, ఇజ్రాయెలీ సమస్యలో, నిజానికి తప్పు ఏ ఒక్క పక్షానగాని లేదు. ఉభయపక్షాలు పరస్పర విజిగీషతో సంఘర్షణ కొనసాగిస్తున్నాయి. తమ నడుమ ఇజ్రాయెల్ అనే నూతన దేశం అవతరించడంతో ఈనాటికీ అరబ్ దేశాలు సమాధానపడలేకపోతున్నాయి. దాన్ని ఏ విధంగానైనా మట్టుపెట్టడాన్ని తమ ధ్యేయంగా పెట్టుకున్నాయి. తమ తమ ప్రాంతాలలో స్థావరా లేర్పరచుకొన్న పాలస్తీనా గెరిల్లాలను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇజ్రాయెల్‌పైకి కవ్విస్తున్నాయి.

ఈ పరిస్థితిలో ఇజ్రాయెల్ ఆత్మరక్షణ పేరుతో అరబ్ దేశాలపై యథేచ్ఛగా దురాక్రమణ దాడులను కొనసాగిస్తూ, వాటిని చెబ్బపై దెబ్బ తీస్తున్నది. వాటి భూభాగాలను ఆక్రమించుకుని వాటిని విడిచిపెట్టడానికి నిరాకరిస్తున్నది.

న్యాయంగా ఈ సంఘర్షణతో ఇండియాకు ప్రత్యక్షంగా ప్రమేయం లేదు. ఏదైనా ప్రమేయం వుంటే, అది ఉభయ పక్షాల మధ్య శత్రుత్వాన్ని అంతమొందించడానికి ప్రయత్నించడంవరకే తప్ప, ఏదో ఒక పక్షాన్ని సమర్థించడం, రెండవదాన్ని నిరసించడం కాదు.

ఇందుకు విరుద్ధంగా ఇండియా 1967 యుద్ధం నాటి నుంచి అరబ్ దేశాలను పూర్తిగా సమర్థించడమే తన విధానంగా పెట్టుకున్నది. తన సెక్యులర్ విధానానికి భిన్నంగా రబాత్‌లో జరిగిన ఇస్లామిక్ శిఖరాగ్ర సభకు హాజరు కావడానికి ప్రయత్నించి భంగపాటు పొందింది. అది భంగపాటు కాదని, రబాత్ సభకు హాజరు కాగోరడంలో తప్పులేదని, రబాత్ సభ మతపరమైన సమావేశం కాక రాజకీయ సమావేశమని వాదించిన దనుకోండి. అయినా, ఇప్పుడిప్పుడు తన విధానంలోని పొరపాటును అది గ్రహిస్తున్నట్టు కానవస్తున్నది.

రబాత్‌లో ఇటీవలే జరిగిన మరొక శిఖరాగ్రసభ ప్రత్యేకించి ఇస్లామిక్ కార్యాలయాన్ని స్థాపించాలని సిఫారసు చేసింది. దీన్ని ఇప్పుడు ఇండియా వ్యతిరేకించింది. రబాత్ సభ అరబ్-ఇజ్రాయెలీ సంఘర్షణకు సంబంధించిన రాజకీయ నిర్ణయాలే తప్ప మతపరమైన నిర్ణయాలను గైకొనరాదట. ఆ విధంగా మత ప్రాతిపదికపై నిర్ణయాలు గైకొంటే తాను పూర్వంవలె అరబ్ దేశాలను సమర్థించడం కష్టమని ఇండియా తెలియజేసింది.

ఇది వాస్తవిక దృక్పథంతో కూడిన వైఖరి. నిజానికి ఈజిప్టువంటి కొద్ది దేశాలను మినహాయిస్తే రబాత్ సభకు హాజరైన పెక్కు దేశాలు మత ప్రాతిపదికపై సమ్మేళనం కలిగి నట్టివి. అయినప్పుడు వాటి సమావేశంలోనికి చొరబడాలని ఇండియా యత్నించడం అవివేకం. ఇండియా సమర్థనకు అరబ్, తదితర ముస్లిం దేశాలు పెద్దగా విలువ ఇవ్వడంలేదు. కాగా, ఆ సమర్థనను ఉపసంహరించుకోగలనని ఇండియా అన్నంతమాత్రాన అవి తమ మత ప్రాతిపదికను విరమించుకోబోవు.

రబాత్ సభ రాజకీయ ప్రాతిపదికపై జరిగిందని చెప్పి తన్నుతాను వంచించుకోవడం ఇండియా ప్రభుత్వం చేసిన పెద్దతప్పు. ఇప్పటికైనా, ఏ విధంగాను మనకు ఉపయోగపడని ఈ విధానాన్ని విడనాడి, నిర్మాణాత్మకమైన అలీన విధానాన్ని అవలంబించడమే ఇండియా ప్రతిష్ఠను పెంపొందిస్తుంది.

కేంద్రోద్యోగులకు తాత్కాలిక సహాయం

లోకసభలో ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ నేథీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాల విషయం పరిశీలించడానికి నియమించ తలపెట్టిన మూడవ కమిషన్‌ను, ఉద్యోగులకు తాత్కాలిక సహాయం విషయం సిఫారసు చేయమని కోరతామని, ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. నేథీ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఆ కమిషన్‌లోపుండే సభ్యులగురించి, పరిశీలించవలసిన అంశాలను గురించి త్వరలో ప్రకటిస్తామని కూడా ఆయన చెప్పారు.

అవసర ప్రాతిపదికపై కనీస వేతనం విషయం కూడా ఆ కమిషన్ పరిశీలనాంశాలలో వుంటుందని శ్రీ నేథీ శ్రీ ఇంద్రజిత్ గుప్తాకు హామీ ఇచ్చారు.

కమిషన్ పరిశీలించవలసిన అంశాలను గురించి ఇంతవరకు 34 సంఘాలు తమ ప్రతిపాదనలను పంపించాయని, శ్రీఎస్.ఆర్ లాస్కర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

రెండు సంవత్సరాలకు అందుతాయని భావించే ఆ కమిషన్ సిఫారసులను, అవార్డుగా గుర్తించడం ప్రభుత్వానికి అసాధ్యమని, శ్రీ రాపిరే అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ నేథీ చెప్పారు. అయితే, ఆ సిఫారసులను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు.

ఆ కమిషన్‌లో ప్రముఖ కార్మిక నాయకుని చేర్చే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని కూడా శ్రీ నేథీ హామీ ఇచ్చారు.

"పిల్లలకు ఏదో ఒక వృత్తిని నేర్పాలి"

శ్రీమతి గుహా అభిభాషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—కేంద్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి పుల్ రేణుగుహా, రాష్ట్ర విద్యా డైరెక్టర్ల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, బాల్యంలోనే విద్యాభ్యాసాన్ని ఆపివేసిన విద్యార్థులతో ఆగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. విద్యాభ్యాసంలో ఈ పిల్లలకు తిరిగి వాంఛ జనింపజేయలేకపోతే, చెడు అలవాట్లకు వారు తప్పక లోనవుతారని ఆమె చెప్పారు. అందుచేత, ఈ పిల్లలకు ఏదో ఒక వృత్తిని నేర్పి దానిలో వారు ప్రత్యేకనైపుణ్యం గడించేవిధంగా ఒకపథకాన్ని ప్రవేశపెట్టాలని ఆమె నొక్కివక్కాణించారు. ఈ పథకం భారతీయ గ్రామాలలో వెంటనే అమలు చేయాలని ఆమె అన్నారు.

కాశీ వద్ద రైలుపై బందిపోటు దాడి

20 వేలు విలువగల సామాను దోపిడి

అలహాబాద్, ఫిబ్రవరి 23— దోపిడి దొంగల ముఠా ఒకటి తుపాకులు చూపించి అలహాబాద్ ఎ మస్తిపూర్ రైలు ప్రయాణికుల సామానును కడచిన శనివారం రాత్రి దోచుకొనిపోయినట్టు నేడిక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

మొత్తం 20 వేల రూపాయలు విలువగల సామానును దోచుకొనిపోయారు.

కరిముద్దీన్‌పూర్ స్టేషనును రైలు వదిలిన వెంటనే దుండగులు రైలు చివర పెట్టె ఎక్కినట్టు సమాచారంవల్ల తెలుస్తున్నది.

కరిముద్దీన్‌పూర్ కాశీకి 85 కిలోమీటర్ల దూరంలో వుంది.

గోవా స్వాతంత్ర్య వీరుడు రెనడే వివాహం

పూనా, ఫిబ్రవరి 23— గోవా స్వాతంత్ర్యోద్యమ వీరుడు శ్రీ మోహన్ రెనడే విమల జమదగ్ని అనే సైన్సు టీచరును నిన్న వివాహం చేసుకున్నారు.

గోవా ముఖ్యమంత్రి శ్రీ బండోడ్‌కర్, ఆయన మంత్రివర్గ సహచరులు వివాహ మహోత్సవానికి హాజరయ్యారు.

రష్యాలో మద్యపాన నిషేధం పట్ల ఆసక్తి

సోవియెట్ ప్రజలలో నేడు మద్యపానంవల్ల కలిగే కీడును గురించి తీవ్ర వాదోపవాదాలు జరుగుతున్నాయి. పత్రికలన్నీ ఈ వాదోపవాదాలతోనే నిండి వుంటున్నాయి.

ఈ సమస్య చాలా సంవత్సరాలుగా చర్చించబడుతున్నమాట నిజమే. కాని, ఆ విషయంపై తీవ్రమైన చర్యలు తీసుకోబడాలనే భావం ఇప్పుడు ప్రబలంగా వున్నట్టు కనబడుతుంది.

ఇటీవల సంవత్సరాలలో ప్రజల చేతులలో డబ్బు బాగా ఆడుతోంది. అయితే, అరదుకని వారు తమ ఆరోగ్యాన్ని నాశనం చేసుకోడానికి మరోప్రక్క ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగించడానికి అంగీకరించవలసిందేనా? అన్నది ప్రశ్న.

"సెల్‌స్కయా ఒజిన్" (గ్రామీణ జీవితం) అనే పత్రికలో ఆచార్య బి లికోమ్‌స్కీ తీవ్రమైనవ్యాసం రేపారు. అందులో ఆయనఇలావ్రాశారు సోవియెట్ పరిపాలన కాలంలో ఆనందమయ జీవితాన్ని గురించి ఆశలు బాగా పెరిగాయి. అయినా తాగుడు మూలంగా తమ ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్న వారిని, తమ అయుర్దాయాలను క్షీణింపజేసుకుంటున్న వారిని తరచు చూస్తున్నాం,

ఆచార్య లికోమ్‌స్కీ, అతిగా తాగేవాళ్ళను గురించి మాత్రమేగాక 'బీర్ ఆరోగ్యానికి మంచిది" అనే భావాన్ని కూడా వ్యతిరేకిస్తున్నారు. అది పట్టి అర్థంలేని భావమని చెబుతున్నారు. బీరు రోజూ తాగితే హృదయకోశం ఉబ్బుతుందని, శరీరంలో రక్తప్రసారం సరిగా సాగదని, రక్తనాళాలు బిరుసెక్కి ఎంకరలు తిరిగి ముడులుపడి పోతాయని అంటున్నారు.

"అంతేగాక, అసలు ఈ తాగుడు అనేది వ్యక్తిగత విషయం కాదు. అది మనుష్యులను పని ఎగగొట్టేట్టు చేస్తుంది. ప్రమాదాలకు దారి తీస్తుంది. తాగుబోతులు సాంఘిక పురోగమనానికి అవరోధాలు. వారిని బహిష్కరించాలి. భయంకరమైన ఈ మద్యపాన పిశాచాన్ని నిర్మూలించడానికి మనమంతా ఏకం కావాలి" అని ఆయన అంటున్నారు.

"కాంసోమాల్‌స్కయా ప్రావ్దా" పత్రికకు వ్రాసిన ఒక దీర్ఘమైన లేఖలో క్రాస్నడార్ నివాసి అయిన విక్టర్ లాగినోవ్ వోడ్కా మొదలైన మద్యాల అమ్మకాలను వెంటనే అదుపులో పెట్టాలి అని డిమాండ్ చేశారు, "పూర్తి మద్యపాననిషేధం అమలు జరగాలని నేను కోరుతున్నాను"అని ఆయన వ్రాశారు.

మద్యపాన నిషేధానికి ఎక్కడెక్కడ జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమయాయి అనే వాదనను ఆయన అంగీకరించడంలేదు. పెట్టుబడిదారీ దేశాలలో ఈ తాగుడును అంతమొందించడం ఇష్టంలేని వారు చాలా మంది వున్నారు. సోవియెట్‌లో పరిస్థితి పూర్తిగా వేరు. మనం ఈ తాగబోతు తనాన్ని పూర్తిగా పోగొట్టగలం'' అంటున్నారాయన.

దీనికి మొదటి చర్యగా వోడ్కా విక్రయాన్ని అదుపులో పెట్టాలి, వారాంతాలలో జరిగే మద్య విక్రయాలను, యువకులకు దాన్ని అమ్మడాన్ని పూర్తిగా నిషేధించాలి అని ఆయన సూచిస్తున్నారు. ఇలా చేస్తే దొంగసారా బట్టీలు ప్రారంభించబడతాయనే మద్యపాన నిషేధ వ్యతిరేక వాదనలను ఆయన అంగీకరించడంలేదు. అలా దొంగ సారా తయారు చేసే వారిని కఠినంగా శిక్షించాలంటున్నారు.

"ఇజ్వెస్తియా"లో ఒక వ్యాసం వ్రాస్తూ ఆచార్య గెర్త్‌సెన్‌జాన్ త్రాగుడుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం లేవదీయబడాలని అన్నారు. ఈ దురలవాటును నిర్మూలించడానికి ప్రభుత్వం ఒక ఎత్తకం తయారుచేయాలి.అసలు ఈతాగుడు ఎందుకువస్తుందో దాని విరుగుడు ఏమిటో పరిశోధించడానికి ఒక కమిటీ నెలకొల్పబడాలి అని ఆయన కోరుతున్నారు.

ఈ విషయం గురించి తనకు వస్తున్న లేఖలను పరిశీలిస్తూ "ఇజ్వెస్తియా" పత్రిక, జనాభాలో 40 శాతానికి పైగా ప్రజలు పూర్తి మద్యపాన నిషేధాన్ని కోరుతున్నారని వ్రాసింది. వారిలో చాలామంది రెండు మూడేళ్ళలోనే మద్యపాన నిషేధం అమలులోకి రావాలని కోరుతున్నారు. మరొక 20 శాతం మంది తాగేవారికి కఠిన శిక్షలు విధింపబడాలని, మద్యపాన నిషేధం మూలంగా వచ్చే నష్టాన్ని పూడ్చడానికి మోటారుకార్లు, మోటారు సైకిళ్ళు, ఇతర విలాస వస్తువుల ధరలు పెంచబడాలని కోరుతున్నారు. అలాగే అనేక ప్రతిపాదనలు వస్తున్నాయి.

వోడ్కాకు రేషనింగు పెట్టాలని, దాని ధరను బాగా పెంచివేయాలని చాలా మంది సూచిస్తున్నారు.

ఇది ఒక ఆరోగ్యకరమైన లక్షణం అని, చాలా మంది ప్రజలు ఈ మద్యపాన నిషేధం గురించి ఆలోచిస్తున్నారని "ఇజ్వెస్తియా" వ్రాసింది.

భారతీయ సాహిత్యం, కళలపట్ల ఆసక్తి

భారతదేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరి హృదయాన్ని ఆహ్లాదపరచే వార్త ఒకటి తజికిస్తాన్ రాజధాని దుషాన్బె నుంచి వచ్చింది.

సుప్రసిద్ధ తజిక్ సాహిత్య విమర్శకురాలైన మలాఖత్ షఖోబోవా ప్రఖ్యాత భారతీయ కవయిత్రి ప్రముఖ వ్యక్తి "భారతదేశపు కవికోకిల" అయిన స్వర్గీయ శ్రీమతి సరోజినీ నాయుడును గురించి ప్రత్యేకంగా ఒక చిన్న పుస్తకాన్ని వ్రాశారు.

ఆ పుస్తకంలో శ్రీమతి సరోజినీ నాయుడు రచనలను "కవిచేసే ప్రజాసేవకు ప్రతిరూపం'' అనీ, వర్తమాన దేశాల సాహిత్యాలపై గొప్ప ప్రభావాన్ని కలిగించే లక్షణం ఆ రచనలలో కనిపిస్తుందని షఖోబోవా తమ గ్రంథంలో పేర్కొన్నారు.

మా మాస్కో పౌరులలాగానే తజిక్ ప్రజలుకూడా భారతీయ కళలపట్ల, సంస్కృతిపట్ల విశేష ఆసక్తిని చూపుతున్నారని ఈ గ్రంథానికి ఆమె వ్రాసిన పీఠిక తెలియజేస్తుంది. టాగోర్, ఇక్బాల్, ప్రేమ్‌చంద్‌ల రచనలు చాలా గత కొలది సంవత్సరాలలో తజిక్ రిపబ్లిక్‌లో ప్రచురించబడ్డాయి.

ఆ రిపబ్లిక్‌నుంచి వెలువడే "ప్రావ్దవాజి" అనే పత్రికలో భారతీయ రచయితల గ్రంథాలు భావావాహికంగా ప్రచురితమవుతున్నాయి. వాటిలో కొన్నిటిని నాటక రూపంలో కూడా తజిక్ రేడియో టెలివిజన్‌లు ప్రసారం చేస్తున్నాయి.

ఈ సందర్భంలోనే పాఠకులకు ఆనందం కలిగించే మరో విషయాన్నికూడాచెప్పవలచాను.ప్రఖ్యాత సోవియెట్ చిత్రకారుడైన మిఖాయిల్ అబ్దుల్లయేవ్‌ను గురించి, భారతీయ కథా వస్తువులో ఆయన రచించిన వర్ణ చిత్రాల రేఖా చిత్రాల ప్రదర్శన ఒకటి మాస్కోలో జరుగుతోంది. "నేను భారతదేశాన్ని ప్రేమిస్తాను. నా సృజనాత్మక కృషిలో భారతీయకథా వస్తువు ఒక భాగం" అంటారాయన.

ఇటీవలి కాలంలో మాస్కోలో జరిగిన ప్రదర్శనలలో అత్యంత ప్రశాదరణ పొందిన వాటిలో ఇది ఒకటి.

మాస్కో లేఖ

ఆటలలో కూడ దక్షిణ ఆఫ్రికా జాతి వివక్ష

హెరాల్డ్ విల్సన్ వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 23— నల్లజాతివారిని ఆటలలోకి ప్రవేశించడానికి దక్షిణాఫ్రికా నిరాకరించడంలో నాగరికమైన క్రికెట్ ప్రపంచంలో స్థానం కోల్పోయిందని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ అన్నారు.

బి. బి. సి. జరిపిన ఒక ఇంటర్వ్యూలో బ్రిటన్ దక్షిణాఫ్రికాలో చేయదలచే పర్యటనపై వ్యాఖ్యానించవలసిందిగా ఆయనను కోరారు.

పర్యటనకు ఎమ్. సి. సి. అంగీకరించాలా అక్కరలేదా అన్నది వేరే విషయమని, తాను ఎంపదలచుకొన్న క్రికెటరుని అంగీకరించడం లేదని దక్షిణాఫ్రికా అన్న తరువాత వారిని నాగరకమైన క్రికెట్ ప్రపంచానికి అవతలపెట్టదలచానని విల్సన్ అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో మైనారిటీ ప్రభుత్వం

శ్రీ కామరాజ్ విమర్శ

మద్రాసు, ఫిబ్రవరి 23 రాష్ట్రంలో మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పరచమని ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌ను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కోరిందని నిన్న కామరాజ్ ప్రధానిని విమర్శించారు.

తనకు యిష్టం లేని రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టి, తనకు యిష్టం వున్న మంత్రి వర్గాలను ప్రధాని ఏర్పరచడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన అన్నారు.

అధికారంలో వున్నవారు తమకు కావలసిన పనుల్ని చేయించుకోవడానికి ఒక సామాన్య అధికారికి ఆదేశమివ్వడం తనకు తెలుసునని,కాని మంత్రి వర్గ నిర్మాణంలో ఒక గవర్నర్‌ను ఆదేశించడం అనే విషయాన్ని తాను యిప్పుడే చూచానని ఆయన విమర్శించారు. "ఎటువంటి పతనావస్థకు మనం దిగజారిపోయామో" అని ఆయన అన్నారు.

జనవాక్యం

గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలు

గ్రామాలలో మంచి నీటి సరఫరాకు కొత్త పథకాలను పంచాయతీ రాజ్ సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ టి ఎ. స్వామి తయారుచేసినట్టు తెలుస్తున్నది. వారి పథకం అభిలషణీయమే.

పంచాయతీ సమితి వారు సహాయంచేసినా, బ్యాంకులు పరికరాల కొనుగోలుకు అప్పులను ఇచ్చినా, పంచాయతీలకు ప్రాథమిక పెట్టుబడి, నిలకడగా వారు నిర్వహణ ఖర్చు కావలసివుంటుంది కదా?

స్వామిగారి సూచన ప్రకారం నీటి పన్ను రూపంగా వసూలుచేసి అప్పులు తీర్చవచ్చు. పంచాయతీ సమితులు సూచనలు వగైరాలకు ఖర్చు పెట్టవచ్చుననేది మరొక సూచన.

ప్రస్తుతం పంచాయతీ సమితుల ఆర్థిక స్థోమతను గుర్తు నించాలి. ఇవి తమ విధులను నిర్వహించడంలోనే ఆర్థికంగా వెనుకబడుతున్నాయి. ఈ అధిక వ్యయం భరించవలసినంటే ప్రభుత్వం వారు సమితులకు ఆర్థిక సహాయం చేయవలసి వుంటుంది.

గ్రామాలలో ఇప్పటికీ వున్న పలురకాల ఎస్సులకు తోడుగా ఈ ఎస్సులనుకూడా వేయడం సమంజసంగా లేదు.

సంవత్సరవారీ స్కీము పోషణ ఖర్చు ఎంతో ప్రజల నుంచి వసూలుచేయవలసి వుంటుంది. పెట్టుబడి, అప్పు తీర్మానాలు కూడా ప్రజలే భరించవలసినంటే భారం అవుతుంది.

ఏ ఎత్తకం అమలు జరుగవలెనన్నా పంచాయతీలకు తగు ఆర్థికస్తోమత ముఖ్యం. వాటి ఆర్థికస్తోమతలను పెంచడానికి, అందుకు అవసరమయిన పనులను ప్రభుత్వంవారు ఆలోచించి పంచాయతీలకు కలుగచేయవలసి వున్నది.

పంచాయతీల నుంచి అభిప్రాయాలను సేకరించాలి. పన్నులరూపంగా కాక, ఇతర పనులుద్వారా పంచాయతీ ఆదాయాన్ని పెంచడానికి అవకాశాలు వున్నాయి

తమ్మా అప్పిరెడ్డి
పంచాయతీ సర్పంచ్, పామర్రు, కృష్ణాజిల్లా.

విజయవాడలో ఎస్-పెట్రోఫిక్

ఇటీవల విజయవాడలో కొన్ని రోడ్లమీద ట్రాఫిక్ నిబంధనలను అమలుపరచారు. ఈ విధించిన నిబంధనల వల్ల కొన్ని నిషేధాలు - ముఖ్యంగా ఏలూరు రోడ్డుమీద విధించినవి - సైకిళ్ళమీద, రిక్షాలమీద వెళ్ళే సామాన్య జనానికి చాలా ఇబ్బందిని కలుగజేస్తున్నాయి. ఉదాహరణకు ఏలూరు రోడ్డుమీదనుంచి బస్సు స్టాండుకు వెళ్ళవలెనంటే ఇప్పుడు ఏలూరు రోడ్డునుంచి శివాలయం వీధి మీదుగా బందరు రోడ్డుకువచ్చి బందరు రోడ్డు మీదుగా ఒబ్బిస్టాండుకు వెళ్ళవలసి వస్తున్నది. దీనిలో సమయం ఎక్కువ ఎట్టడమే కాక రిక్షా ఛార్జీలను కూడా హెచ్చుగా చెల్లించవలసి వస్తున్నది.

ట్రాఫిక్ రెగ్యులేషన్సు ఉండకూడదని కాదు. అయితే, అవి సామాన్య ప్రజలకు అసౌకర్యాన్ని, అధిక వ్యయాన్ని కలిగించేవిగా ఉండకూడదు. అందుచేత లక్షిక్లా రోడ్ల ప్రాముఖ్యతను గమనించి నిబంధనలను విధిస్తే బాగుంటుంది.

విజయవాడ పట్టణంలో టౌన్ ఏరియాను గిన్నీదు పేట ఏరియాతో కలిపే రోడ్లలో ఏలూరు రోడ్డు చాలా ప్రధానమైనది. ఏలూరు రోడ్డుమీద ముఖ్యంగా అక్కడ కార్లు ఆపడం, లారీలు, బస్సులు వంటి హెవీ వెహికల్సు రాకపోకలవల్ల రద్దీగా ఉంటుంది.

మద్రాసులో ట్రాడ్వే వంటి రద్దీ రోడ్డు కూడా ఆ రోడ్డుకు చుట్టుప్రక్కల ప్రాంతాలను కలపడంలో గల ప్రాధాన్యత వల్ల రెండు వైపులా రాకపోకల రోడ్డుగా ఉండడం జరిగింది. అదే విధంగా హైదరాబాద్‌లోని కింగ్ కోఠీ రోడ్డును హెవీ వెహికల్సుపై నిషేధాలు విధించి రెండు వైపులా రాకపోకల రోడ్డుగా ఉంచారు.

అనేవిధంగా కార్లను ఆపకూడదని నిషేధాలు విధించడం వల్ల, హెవీ వెహికల్సుపై కొన్ని నిబంధనలను అమలు ఎరపడం ద్వారా ఏలూరు రోడ్డును రెండువైపుల రాకపోకల రోడ్డుగా వుంచవచ్చు. అప్పుడు సామాన్య ప్రజానీకానికి కలగియున్న ఇబ్బంది తొలగుతుంది.

ఏ మార్పులు చేసినా, సామాన్య ప్రజలను అధికవ్యయ ప్రయాసలకు లోను చెయ్యడుండా వుండడం ముఖ్యం.

ఎం. పట్టాభిరామయ్య,
అధ్యక్షుడు, యంగ్ డెమొక్రాట్స్ అసోసియేషన్,
విజయవాడ—3

ప్రేమికుల ఆత్మహత్య

కాన్పూరులో విషాద సంఘటన

కాన్పూరు, ఫిబ్రవరి 23 — ఒకే యువతిని ప్రేమించిన ఇరువురు స్నేహితులు నేడిక్కడ ఆత్మహత్య చేసుకున్నారు.

ముప్పయి ఏండ్ల వయస్సుగల ఈ ఇరువురు— దినేష్, మిశ్రా, రాజ్ ప్రకాష్ తివారీల శవాలు రిజర్వు బ్యాంకి భవనానికి పట్టాలపై కనిపించాయి. అయితే, వారు ప్రేమించిన యువతి కనిపించడం లేదని తెలుస్తున్నది.

వారి జేబులలో దొరికిన ఉత్తరాలను బట్టి వారిరువురూ కుమారి సరళను ప్రేమించారని. తీవ్ర అపోహల కారణంగా ఆత్మహత్య ఒప్పందానికి ఒడిగట్టారని తెలియవచ్చింది.

మిత్రులిద్దరూ హాజియాబాద్ నుంచి నేడే తిరిగివచ్చారట. తివారీ జేబునుంచి లభించిన ఉత్తరాలు సరళకూడా ఎక్కడో ఆత్మహత్య చేసుకొనే వుంటుందని సూచించాయి.

ముప్పురు ప్రేమికులకు ఒకేచోట అంత్యక్రియలు జరగాలన్నది ఇతని చివరి కోరికగా తెలుస్తున్నది.

కాంగ్రెసు ఎన్నికల చిహ్నం సమస్య

శ్రీ గుర్నాంసింగ్ వ్యాఖ్య

మద్రాసు. ఫిబ్రవరి 23— ఇవి ట్రాక్టర్ల రోజులు కనుక, ఎడ్లను విస్మరించవలసిన కాలం కాబట్టి కాంగ్రెసులోని ఉభయ వర్గాలు ఎన్నికల చిహ్నంపై వాదులాడుకొనడంలో అర్థం లేదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

'ఉక్కుధర పెంపుకు ప్రయివేట్ రంగం వత్తిడి కారణం కాదు'

పార్లమెంటులో మంత్రి శ్రీ కె. సి. పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

ప్రయివేట్ రంగం వత్తిడి వల్ల ఇటీవల ఉక్కు ధరలు పెంచడం జరిగిందన్న వ్యాఖ్యలను కేంద్ర ఉక్కు, గనుల స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు పార్లమెంటులో త్రోసిపుచ్చారు.

పబ్లిక్ రంగం ప్రధాన వాటాదారుగా వున్న ఈ ఉక్కు పరిశ్రమ - సంక్షేమాన్ని ధరల సవరణ పరిరక్షించగలదని కూడా ఆయన చెప్పారు.

శ్రీ చిత్తాబసు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ సంవత్సరం జనవరి ఒకటి నుంచి అమలులోకి వస్తున్న ఉక్కు ధర పెంపుదలలో వేతనాల పెంపుదల ఇంకా ఇతరమైన ఖర్చులు చేరాయని చెప్పారు.

ఉక్కు పరిశ్రమలో ఆధునిక కార్యక్రమాల నిర్వహణ, పాతవాటిని తొలగించడానికి కంపెనీల ఆర్థిక వనరులకు పెట్టుబడి పెట్టడానికి కూడా ఈ ధర పెంపుదల వత్తిస్తుందని అన్నాడు.

టన్ను ఉక్కు ధరకు 77 రూపాయల 50 పైసలు పెంచాడు.

ధర పెరుగుదలవల్ల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర పరిణామా లేమీ వుండవని శ్రీ పంత్ హామీ ఇచ్చారు.

గృహనిర్మాణ పథకాల నిర్వహణకు నిధులు

ప్రభుత్వం కొత్త ప్రతిపాదనల గురించి లోకసభలో మంత్రి శ్రీ కె. కె. షా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

గృహనిర్మాణం, పట్టణ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం "ప్రత్యేక నిధి" నేకరణ సంకల్పించడంలో ప్రభావ అత్యుత్తం. గృహనిర్మాణ, స్థల నేకరణ పథకాలను విస్తృత ప్రాతిపదికపై వేగవంతంగా పూర్తిచేయడానికి వనరులను కేంద్రీకరించడమేనని కేంద్రమంత్రి శ్రీ కె. కె. షా తెలిపారు.

లోకసభలో శ్రీ చేవి శంకర్‌శర్మ ప్రభృతులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి ఆర్థికసహాయ సంస్థ అధ్వర్యాన జరిగే ఈ ప్రత్యేక నిధి ప్రతిపాదన దేశంలో ఇళ్ళ కొరతను తగ్గించడానికి తోడ్పడగలదని ఆయన చెప్పారు.

అయితే ఈ సందర్భంగా వస్తుల పోదుపు, ప్రయివేట్ పెట్టుబడి అవసరమని ఆయన అన్నారు.

"సోషలిజం సాధనకు ప్రజల మానసిక ధోరణులు మారాలి"

శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— ప్రజలు తమ మానసిక ధోరణులు మార్చుకున్నట్లయితే, భారతదేశంలో సోషలిజాన్ని ఒక సంవత్సరంలోనే సాధించవచ్చునని అధికారపక్ష కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న ఇక్కడ చెప్పారు.

పశ్చిమ ఢిల్లీలోని కరోల్‌బాగ్ పౌరులు ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ, ఆయన ఈ విషయం చెప్పారు. "మీరు మీ ధోరణిని ఒక సంవత్సరంలో మార్చుకుంటే, ఆ కాలంలో ఈ దేశంలో సోషలిజం తీసుకొస్తాను" అని ఆయన చెప్పారు.

సోషలిజం ఒక రాజకీయ సిద్ధాంతంగా గాక, జీవిత విధానంగా అనుసరించాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

ప్రస్తుత సమాజంలో మనమాదిరిగానే, పేద ప్రజలు కూడా ధనవంతులనే అభిప్రాయం కలిగిస్తున్నారని, గుత్తాధిపత్య ధోరణులు అభివృద్ధి చేసుకుంటున్నారని, అటువంటి ధోరణులు దేశానికి హానికరమని సోషలిజం మార్గంలో అభివృద్ధిని అరికడుతుందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

శ్రీ మన్నత్ పద్మనాభన్ ఆరోగ్య పరిస్థితి

కొట్టాయం, ఫిబ్రవరి 23—శ్రీ మన్నత్ పద్మనాభన్ ఆరోగ్యస్థితిలో మార్పు ఏమీ లేదు. ఆయన ఇంకా స్పృహలేని స్థితిలోనే వున్నారు.

శ్రీ పద్మనాభన్ వయస్సు 93 సంవత్సరాలు.

అక్రమ రవాణా నేరస్థులకు శిక్షలు పెంచే సమస్య

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు రాజ్యసభలో పి. సి. సేథీ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— అక్రమ రవాణా నేరస్థులకు శిక్షలు పెంచే ప్రశ్నను ప్రభుత్వం పరిశీలించగలదని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేథీ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఎ. డి. మణి, ఇంకా ముగ్గురు సభ్యులు రాజధానిలో పట్టుబడిన అక్రమ రవాణా మురా విషయంలో తెచ్చిన సావధాన తీర్మానంపై వచ్చిన అనుబంధ

ఆస్తిహక్కు తొలగింపు నియంతృత్వానికి దారి"

దేశంలో పలువురు న్యాయవేత్తల అభిప్రాయం

మద్రాసు, ఫిబ్రవరి 23—

ఆస్తిపై వ్యక్తికిగల హక్కును తొలగించడం కమ్యూనిజానికి, నియంతృత్వానికి దారితీస్తుందని, దేశం అభివృద్ధి చెందుతున్న ఈ స్థితిలో అట్టి చర్య గైకొనడం అవివేకం, అపరిపక్వ చర్య కాగలదని పి.టి.ఐ వార్తాసంస్థ చేసిన అభిజ్ఞుల అభిప్రాయాల వల్ల తెలుస్తున్నది.

ప్రాథమిక హక్కుల అధ్యాయంనుంచి వ్యక్తికి ఆస్తి హక్కులను తొలగించలా, అక్కరలేదా? అందుకోసం రాజ్యాంగాన్ని మార్చాలా అన్న సమస్యపై నేడు దేశవ్యాపితంగా చర్చ జరుగుతున్నది.

ఈ విషయంపై పి. టి. ఐ. వార్తా సంస్థ రాజ్యాంగ న్యాయశాస్త్ర నిపుణుల అభిప్రాయాలను సేకరించింది.

ఆస్తిపై వ్యక్తికి హక్కులు ఇదివరకే సన్నగిలిపోయినాయని, కనుక వాటిని ఇంకా సంక్షిప్తపరచవలసిరాదని ఎం. కె. నంబియార్ అభిప్రాయపడ్డారు. ఆయన దృష్టిలో ఈ చర్య కమ్యూనిజానికి, నియంతృత్వానికి దారి తీస్తుంది.

మాజీ శాసన సభ్యుడు శ్రీ కె. సంతానం అభిప్రాయం ప్రకారం "ఆస్తి హక్కును తొలగించాలనడం పూర్తిగా తెలివితక్కువతనం, అనవసరం; కొద్దిపాటి పొలం గల సన్నకారు రైతులతోసహా అందరికీ భయం కలగించడానికి తలపెట్టిన చర్య".

శాసన మండలి సభ్యులు శ్రీ జి. విశ్వనాథరాయ్ అభిప్రాయంలో 'మనదేశం అభివృద్ధి చెందుతున్న ఈ దశలో వ్యక్తి ఆస్తి హక్కులతోసహా ప్రాథమిక హక్కులను రద్దు పరచడం అపరిపక్వమైన చర్య. బ్యాంకుల జాతీయం చట్టంపై సుప్రీం కోర్టు తీర్పు నివ్వడంతో ఈ సమస్యకు ప్రాధాన్యత వచ్చింది.

గోలక్‌నాథ్ కేసులో ప్రాథమిక హక్కులపై పార్లమెంటుకు అధికారం లేకుండా సుప్రీం కోర్టు తీర్మానించిన దృష్ట్యా ప్రాథమిక హక్కులలో పార్లమెంటు జోక్యం చేసుకొనవచ్చునా అన్న ప్రశ్నవచ్చింది.

శ్రీ నంబియార్ ఇలా అన్నారు:

చట్టానికి రాష్ట్రపతి ఆమోదించినట్టయితే రాజ్యాంగంలోని 14 (చట్టం ముందు అందరు సమానమే), 19, 31 సూత్రాల ప్రకారం దీనిని ప్రశ్నించే అధికారం లేకుండా పార్లమెంటు 31 (ఎ) సూత్రాన్ని చేర్చం చేసింది. పార్లమెంటు ఈ చట్టాన్ని రాజ్యాంగర్ప ప్రకటించినపిదప తరువాత దానిని నిరోధించవలసిన అవసరం వున్నది.

"తమిళనాడు శాసనమండలి సభ్యుడు శ్రీ జి. వసంతరాయ్ మాట్లాడుతూ మంచి ప్రభుత్వానికి, మంచి పాలనకి బదులుగా నేడు మరొకటి కనిపించడంలేదు వ్యక్తి హక్కులను ప్రభుత్వ ప్రమేయంలేని న్యాయ వ్యవస్థ మాత్రమే పరిరక్షించగలదు.

డి.యం.కె. పార్టీకి మూడు కొత్త నినాదాలు

తిరుచునాపల్లి, ఫిబ్రవరి 23— ద్రవిడ మున్నేత్రకజగానికి ఆ పార్టీ చైర్మన్ నిన్న మూడు కొత్త నినాదాలను అందచేశారు.

"మేము హిందీని వ్యతిరేకిస్తాము" "పేదలేని సమాజ వ్యవస్థను నెలకొల్పుతాము"— "హింసను అంతమొందిస్తాము" అన్న నినాదాలను డి. యం. కె రాజకీయ సభ ఉపసంహరణ సమావేశంలో శ్రీ కరుణానిధి ప్రసంగిస్తూ ప్రజలకు అందజేశారు

ఈ రాజకీయ మహాసభ రెండు రోజుల పాటు ఇక్కడ జరిగింది.

దక్షిణాదిలో హిందీ అమలు సమస్య

కేంద్రానికి డి. ఎం. కె లోకసభ ఉపనాయకుని హెచ్చరిక

తిరుచి, ఫిబ్రవరి 23— కేంద్రం నుంచి విడిపోవాలన్న కోర్కెను తమ పార్టీ విడిచిపెట్టినప్పటికీ, ఆ కోర్కెకుగల కారణాలు ఇంకా అదేవిధంగా ఉన్నారుని, దక్షిణాదిపై హిందీని రుద్దడానికి ప్రయత్నించే ముందు కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పుంచుకోవాలని లోకసభలోని డి. ఎం. కె. పక్ష ఉపనాయకుడు శ్రీ ఎస్. మనోహరన్ నిన్న ఇక్కడ హెచ్చరించారు.

ద్రవిడమున్నేత్ర కజగం తిరుచిజిల్లామహాసభలో రెండవరోజున ప్రసంగిస్తూ ఆయన ఈ హెచ్చరిక చేశారు.

రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన చర్యల ద్వారా, ఒలవంతంగా హిందీని రుద్దే కార్యక్రమాన్ని అరికట్టడంలో విఫలమైతే, పదవి నుంచి వైదొలగడానికి సంకోచించబోనని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చేసిన ప్రకటనపట్ల శ్రీ మనోహరం తన హర్షం వెలిబుచ్చారు.

దక్షిణాదిపై హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నాలు ఉపసంహరించకపోతే, "దక్షిణాది నుంచి వైదొలగండి" అని కేంద్రానికి నోటీసు ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

దేశ వ్యాపితంగా గాంధి జయంతి పరిసమాప్తి

పూనా, ఫిబ్రవరి 23— దేశవ్యాపితంగా జరుగుతున్న మహాత్మా గాంధి జయంతి మహోత్సవాని సతీమణి కస్తూరిబా 28 వ వర్ధంతితో పరిసమాప్తమైంది

నిన్న సాయంత్రం ఆగాఖాన్ భవనం వద్ద గల కస్తూరిబా గాంధి స్మారక భవనం వద్ద జరిగిన ఒక సభతో గాంధీజీ జయంతి లాంఛన పూర్వకంగా ముగిసింది.

జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ ఎగువసభ అధ్యక్షుడు నేపాల్ వెడుతూ సోమవారంనాడు ఢిల్లీ వచ్చినట్టు వార్త.

"ఎవరి వత్తిడికి నేను లోనుకాలేదు"

మంత్రివర్గ నిర్మాణ బాధ్యత చరణ్‌సింగ్‌కు ఇవ్వడంపై గవర్నరు గోపాలరెడ్డి వివరణ

అలహాబాద్, ఫిబ్రవరి 23— ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టరు గోపాలరెడ్డి నిన్న ఇక్కడ మాట్లాడుతూ. మంత్రివర్గాన్ని నిర్మించమని శ్రీ చరణ్‌సింగ్‌ను కోరడం తన సొంత నిర్ణయం ఫలితమేనని, ఎవరి వత్తిడి వలన జరిగినది కాదని ప్రకటించారు.

ఈ నిర్ణయాన్ని తీసుకొనే సమయంలో తన గురువైన మహాత్మా గాంధి చిత్రపటం ముందు నిలబడినానని, ఆయన ఆశీర్వాదాలను కోరినానని శ్రీ రెడ్డి అన్నారు.

పార్టీ నాయకులకు కేరళ ఐ. ఎస్. పి. మంత్రి టెలిగ్రామ్

రాజీనామా చేయాలన్న ఆదేశంపై పునఃపరిశీలన జరపాలని విజ్ఞప్తి

త్రివేంద్రం. ఫిబ్రవరి 23—మంత్రివర్గం నుంచి రాజీనామా చేయవలసిందిగా అధికార పార్టీ నాయకత్వం చేసిన నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసిందని కోరుతూ కేరళ ప్రభుత్వంలోని ఐ ఎస్. పి. మంత్రి శ్రీ ఎస్. కె. శేషన్. పార్టీ చెయిర్మన్ శ్రీ కె. చంద్రశేఖర్, లెజిస్లేచర్ పార్టీ చెయిర్మన్ శ్రీ బటుప్‌కు నేడు టెలిగ్రామ్స్ పంపారు.

పార్టీ నాయకత్వం అదేశాన్ని అనుసరించి (శ్రీ) శేషన్ నేడు మంత్రివర్గం నుంచి తప్పుకోవలసివుంది.

కలకత్తాలోని రామన్ షా కాలేజీ కళ వార్షికోత్సవాలకు మార్చి 14 న ఉపరాష్ట్రపతి శ్రీ పాదక్ ప్రారంభోత్సవం చేయనున్నట్టు కలకత్తా వార్త.

సాధ్యమైనంత త్వరలో జాతీయ లేబర్ కమిషన్ సిఫారసుల అమలు

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడి

కలకత్తా, ఫిబ్రవరి 23—

కార్మికుల పరిస్థితిపై జాతీయ లేబర్ కమిషన్ చేసిన సిఫారసులను ఎంత త్వరలో వీలైతే అంత త్వరలో అమలు చేస్తామని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నిన్న ఇక్కడ పి. టి. ఐ. విలేకరితో అన్నారు.

లేబర్ కమిషన్ నివేదికను సమర్పించిందని ప్రస్తుతం ఎరికీలనలో వున్నదని ఆయన చెప్పారు

నౌకాశ్రయం, ఒడరేవు కార్మికుల వేతనాలపై కేంద్ర వేతన సంఘం సిఫారసులపై త్వరలో నిర్ణయం ప్రకటించబడుతుందని, పంచదార పరిశ్రమపై నియమించబడిన మరొక వేతన సంఘం సిఫారసులు ఎరికీలనలో వున్నాయని చెప్పారు.

కార్మికుల సంక్షేమంతోబాటు కార్మికుల యాజమాన్యం సంబంధాలను మెరుగుపరచడంపట్ల కూడా ఆందోళన వహిస్తున్నట్టు ఆయన చెప్పారు.

పారిశ్రామిక శాంతిని పునరుద్ధరించాలని కూడా శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఆర్థికాభివృద్ధి సాధనకు ఉత్పత్తిని పెంచాలని కూడా మంత్రి శ్రీ సంజీవయ్య సూచించారు.

పశ్చిమ బెంగాల్‌లో కార్మికుల పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ అసన్‌సోల్ బొగ్గు గనుల ప్రాంతంలోని కార్మికులపరిస్థితుల పట్ల ఆందోళన చెందుతున్నట్టు ఆయన చెప్పారు

అక్కడ పరిస్థితి క్లిష్టంగా వున్నట్టున్నది. దీనిని చాకచక్యంగా పరిష్కరించి శాంతిభద్రతలను పునఃస్థాపించాలి. శాంతి భద్రతలు రాష్ట్రప్రభుత్వం బాధ్యత అని కేంద్రానికి నిమిత్తంలేదని మంత్రి స్పష్టీకరించారు.

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు సమస్య

ప్రధాని ప్రతిపాదనలపై శ్రీ గురుపాదస్వామి విమర్శ

బెంగుళూరు, ఫిబ్రవరి 23—మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు వివాదంపై ప్రధాన మంత్రి చేసిన ప్రతిపాదనలను పత్రికలలో చూసిన తరువాత మహారాష్ట్ర అనుకొన్న దానికన్న ఎక్కువ లభించినందువల్ల ఆ రాష్ట్రంప్రభావంచెందివుండాలని రాజ్యసభలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ ఎమ్.ఎస్. గురుపాదస్వామి నిన్న ఇక్కడ అన్నారు.

ఆయన ఒక ప్రకటనచేస్తూ, మైసూర్‌ను నష్టపరచి మహారాష్ట్రను సంతోషపరచాలని ఆమె కోరుకొన్నట్టు స్పష్టమైందని వివరించారు.

అన్యాయంచేస్తూ నియంతృత్వ వైఖరిలో చేసిన ఈ నిర్ణయాన్ని మైసూర్ ప్రజలు అంగీకరించడాలని అయన పేర్కొన్నారు.

"బెల్గామ్‌ను దీల్చివెయడంతో మండి ఢిల్లీలో కొంత భాగాన్ని ఉత్తరప్రదేశ్‌కు ఆమె ఇస్తారని అనుకొంటున్నాను" అని శ్రీ గురుపాదస్వామి వ్యాఖ్యానించారు.

జార్స్ మైదానం పూర్తిగా హానోయ్ సేనల స్వాధీనం

యునైటెడ్ ప్రెస్, ఫిబ్రవరి 23—

ఈశాన్య లావోస్‌లో కీలకమైన జార్స్ మైదానం పూర్తిగా ఉత్తర వియత్నాం సేనల ఆధిపత్యం క్రిందకు వచ్చింది. అక్కడ ఇప్పటికీ తీవ్ర పోరాటం జరుగుతున్నట్టు అధికార ప్రతినిధి చెప్పారు.

జార్స్ మైదానం వద్ద దాదాపు పదిహేను రోజులు ప్రభుత్వ సేనలకు, ఉత్తర వియత్నాం సేనలకు మధ్య పోరాటం జరిగింది.

ఈ మైదానంలోని జింగ్‌ఖువాంగ్ పట్టణాన్ని లావోస్ నైనికులు నిన్న ఖాళీ చేయడంతో ఈ ప్రాంతం పూర్తిగా ఉత్తర వియత్నాం నైనికుల ఆధీనంలోకి వచ్చింది.

కడచిన వారంలో జింగ్‌ఖువాంగ్ విమానాశ్రయంపై దాదాపు మూడు రోజులనుంచి ఉత్తర వియత్నాం నైనికులు టాంకుల మద్దతుతో వడనగా దాడులు చేశారు.

వారు రష్యాలో తయారైన ఆరు అడుగుల పొడవుగల 122 మిల్లీమీటరు రాకెట్లను కూడా ప్రయోగించారు.

జార్స్ మైదానంలో పరిస్థితి గందరగోళంగా వున్నదని, పోరాటం కొనసాగుతున్నదని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు. విమానాశ్రయం నుంచి ఉపసంహరించుకొన్న నైనికులు ఇప్పటికి కూడా అక్కడకు 30 మైళ్ళ దూరంలోవున్న సామనీవన్‌కు చేరలేదు

విమానాశ్రయంలో జరిగిన 30 నిమిషాల పోరాటంలో నష్టాలను గురించి వార్తలు రాలేదు.

అయితే, రెండురోజుల క్రితం విమానాశ్రయంలో రెండు గంటలపాటు జరిగిన పోరాటం సందర్భంలో మరణించిన 70 మంది ఉత్తర వియత్నాం నైనికుల మృతదేహాలు ముళ్ళతీగెచుట్టు కానవచ్చినట్టు ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

గత వేసవిలో ఈ మైదానాన్ని ఉత్తర వియత్నాం, పాథెట్‌లావో సేనలు నుంచి లావోస్ ప్రభుత్వ సేనలు స్వాధీనం చేసుకొన్నాయి.

రిపబ్లిక్‌గా గుయానా అవతరణ

ఇండియాతో స్నేహసంబంధాలు పెంపొందించుకొనాలని ఆ దేశ ప్రధాని ఆకాంక్ష

జార్జిటౌన్, గుయానా, ఫిబ్రవరి 23— మాజీ బ్రిటిష్ వలసదేశమైన గుయానా నేడు రిపబ్లిక్‌గా అవతరించింది.

పశ్చిమార్ధగోళంలో ఇది 22 వ రిపబ్లిక్.

ఒక ప్రక్కన గుయానా రిపబ్లిక్‌గా ప్రకటిస్తున్న సమయంలోనే, ఇక్కడకు పశ్చిమంగా 20 మైళ్ళదూరంలో వున్న అంకోకో ప్రాంతంలో వెనిజులియన్ దళాలు కాల్పులు జరుపుతున్నట్టు వార్తలందాయి. గుయానా, వెనిజులా సరిహద్దులో వున్న ఈ ప్రాంతం తమ ప్రాంతమని వెనిజులా వాదిస్తున్నది.

మొదటి బానిసతిరుగుబాటు 207 వ వార్షికోత్సవంనాడు ఆదేశం రిపబ్లిక్‌లు ప్రకటించడంవల్ల, దేశం మొత్తంగా వేడుకలు జరుపుకున్నారు.

గుయానా రిపబ్లిక్ అవతరణ సందర్భంగా గుయానా ప్రధాన మంత్రి శ్రీ బి. ఎస్. బర్నామ్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి ఒక సందేశం పంపిస్తూ, ఇండియా-గుయానా దేశాలమధ్య స్నేహ సంబంధాలు మరింత పెరగగలవని ఆశాభావం పెలిబుచ్చారు.

"ఫ్రాన్స్‌ను ఆధునికం చేయడం నా లక్ష్యం"

ప్రెసిడెంట్ పాంపిడో ఉద్ఘాటన

న్యూయార్క్, ఫిబ్రవరి 23—ఫ్రాన్స్‌ను ఆధునిక దేశంగా రూపొందించడం; 20, 21 శతాబ్దాలలో మార్పులకు తగినట్టుగా నూతన సమాజాన్ని స్థాపించడం నా ప్రధాన లక్ష్యం' అని ప్రెసిడెంట్ జార్జిపాంపిడో అన్నారు.

టైమ్ పత్రిక లయనతో జరిపిన ఒక ఇంటర్వ్యూను ప్రకటించింది. ఆ ఇంటర్వ్యూలో జార్జ్ పాంపిడో తన దీక్షను వెల్లడిచేశారు,

ఇజ్రాయెల్ మినహాయిస్తే, భద్రతలకు పాటు పడుతున్నట్టు కూడా చెప్పారు.

నాలుగు సంవత్సరాలలోగా మధ్యప్రాచ్యంలో సంక్షోభం సమస్య పరిష్కారం కాగలదని కూడా ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఆయన నేడు అమెరికాలో పర్యటించనున్నారు.

ఇజ్రాయెల్ దాడిపట్ల ఈజిప్టు నిరసన

పది రోజులక్రితం ఉక్కుఫ్యాక్టరీపై జరిగిన దాడిగురించి భద్రతాసంఘానికి ఫిర్యాదు

న్యూయార్క్, ఫిబ్రవరి 23—

అబీజాబాద్ ప్రాంతంలోని ఒక ఉక్కు ఫ్యాక్టరీపై ఇజ్రాయెల్ జరిపిన దాడిపట్ల ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిఅధ్యక్షునికి ఈజిప్టు తీవ్రనిరసన తెలిపింది.

పది రోజుల క్రితం జరిగిన ఈ దాడి సందర్భంగా వందమంది పౌరులు మరణించినట్టు ఈజిప్టు తననిరసన ప్రకటనలో తెలిపింది

అయితే, భద్రతా సంఘం అత్యవసర సమావేశం జరగాలని ఈజిప్టు కోరలేదు.

ఇది ఇలా వుండగా సమితిలోని ఇజ్రాయెల్ ప్రతినిధులు ఆ దాడి పొరపాటుగా జరిగినట్టు మరొకసారి చెప్పారు. అయితే యుద్ధవిరమణను అమలుజరపడంలో విఫలమైన ఈజిప్టే ఈ దాడులకు కారణమని వీరు ఆరోపించారు.

ఆసియాలోని అలీన దేశాల సమావేశం

వచ్చే మార్చిలో ఏర్పాటుకు సింహళ విదేశాంగశాఖ యత్నం

కొలంబో, ఫిబ్రవరి 23— ఆసియాలోని అలీన దేశాల అధికారస్థాయి సమావేశం మార్చిలో ఇక్కడ జరపాలనే ప్రతిపాదనను గురించి చర్చలు జరపడానికి, సింహళ విదేశాంగ మంత్రిత్వశాఖ ఉన్నతాధికారి ఒకరు తొమ్మిది ఆసియా దేశాల రాజధానులను సందర్శిస్తున్నట్టు నిన్న ఇక్కడ అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆసియా లోని అలీన దేశాల విదేశాంగశాఖ కార్యదర్శుల స్థాయిలో ఏర్పాటుచేయాలనుకుంటున్న సమావేశం, వచ్చే ఏప్రిల్ నెలలో టాంజానియాలో జరిగే అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి, సన్నాహక సమావేశంగా ఉంటుంది.

ఈ ప్రతిపాదనను గురించి ఆయా దేశాల ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకునేందుకు, సింహళ విదేశాంగ మంత్రిత్వ శాఖలోని ఆసియా విభాగం డైరెక్టర్, ఇండియా, బర్మా, ఆఫ్ఘనిస్తాన్, కంబోడియా ఇండొనీషియా, లావోస్, నేపాల్, మలేషియా సింగపూర్‌లలో పర్యటన ప్రారంభించారు

ఆసియా భద్రత, ఆర్థిక సహకారం, సమస్యలు ఆ సమావేశంలో చర్చించేముసాయిదా అజెండాలో వున్నాయి. తృతీయఅలీన దేశాల శిఖరాగ్ర సమావేశం ఈ దశలో అవసరమా లేదా? అనే విషయం కూడా ఆ సమావేశంలో చర్చిస్తారు.

సింహళం పార్లమెంటు రద్దు: కొత్త ఎన్నికలు

ప్రధాని సేనానాయకె వివరణ

కొలంబో, ఫిబ్రవరి 23 — ప్రధాన మంత్రిగా తన అయిదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తిచేసిన తరువాత వచ్చే మార్చి 25 తరువాత పార్లమెంటు రద్దు కాగలదని కొత్త ఎన్నికలు జరుగుతాయని సింహళం ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకె ప్రకటించారు.

1948లో సింహళానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత అయిదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసిని ప్రధాన మంత్రి ఈయనే కాగలరు

(పార్లమెంటు రద్దు కావడనికి ఏప్రిల్ నాల్గవ తేదీ గడువు. అప్పటికి అయిదు సంవత్సరాలు పూర్తి అవుతాయి.)

ఏ తేదీన పార్లమెంటు రద్దు అయేది, ఎప్పుడు ఎన్నికలు జరిగేది మాత్రం ఆయన ప్రకటించలేదు.

మద్రాసుకు 512 మైళ్ళలో పోటీ పడవల ఉనికి

మద్రాసు, ఫిబ్రవరి 23 — పోర్టుబ్లెయిర్ దీవులకు పోటీగా పెడుతున్న పడవలు 512 కిలోమీటర్లు ప్రయాణంచేసినట్టు ఇక్కడ గ్రౌండ్ కంట్రోల్‌కు అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఈ సాహస యాత్రపేరు 'స్వరాజ్య దీవ్."

సి. పి. డబ్ల్యు. డి.

అమ్మంవద్ద ఆహార ధాన్యాలకు గోడౌన్ల నిర్మాణము (5000 టన్నుల కెపాసిటీ)-S.44. ఆఫీసు స్టోరు బిల్డింగ్, లావేటరీ బ్లాక్, చౌకీదారు క్వార్టర్లు—2, సెంట్రి బాక్సులు—2. శానిటరీ ఇన్‌స్టలేషన్స్‌తోసహా కట్టుపనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్, సెంట్రల్ పి.డబ్ల్యు.డి. 35, హేడోస్ రోడ్, మద్రాసు 6 వారిచే టెండర్లు రద్దుచేయబడినవి. మార్పు చేయబడిన నోటిఫికేషన్ త్వరలో ప్రకటింపబడును.

davp 635(1525)/69.

ఏజంటు కావలెను

"ఆంధ్రజ్యోతి' దినపత్రిక, వార పత్రికకు ధరావతు కట్టి స్వంత బాధ్యతపై క్రయించుటకు ఈ దిగువనున్న ఏజంటు కావలెను.

నెల్లూరు — పరమట్లు శ్రీనివాస్ సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి", విజయవాడ-2

పిఠాపురం మున్సిపాలిటీ

1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టములోని 81 (2) సెక్షను ననుసరించి చేయబడిన ఇండ్ల మరియు ఖాళీ స్థలముల పన్నులు గూర్చి

ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియచేయడ మేమనగా 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము (Act VI of 1965) లోని సెక్షను 81 ననుసరించి తేదీ 20—2—1970 గల తీర్మానం నెం. 210లో పిఠాపురం పురపాలక సంఘము వారు నిర్ణయించిన రేట్ల ప్రకారము సదరు పురపాలక సంఘముల చట్టములోని సెక్షనులు 83, 85 మరియు 87ల ననుసరించి ఈ క్రింది షెడ్యూలులో నుపహరించిన ఆయా శ్రేణి స్థానాల క్రింద ఆస్తి ఖాళీ స్థలముల పన్నులను తేదీ 1—4—70 లగాయితు ప్రతీ ఆర్థిక సంవత్సరమునకు విధించుటకు, సదరు పురపాలక సంఘముల చట్టం క్రింద జారీఅయినది. 25—1—1968 తేదీ గల G O MS NO. 41 M. A. లోని రూల్సు ననుసరించిన్నీ, ది. 13 8—1969 తేదీ గల G O. MS. NO 677లో జారీఅయిన సవరణల ననుసరించిన్నీ ది. 18—9 1969 తేదీ గల G O. MS. NO 749 గల ప్రభుత్వ ఆదేశానుసారము పిఠాపురం పురపాలకసంఘంవారు పురపాలకసంఘ క్షేత్రములోగల ఆస్తులపై సొంత ఇండ్లపై మూలధనపు విలువమీదను, మరియు అద్దెపు ఇచ్చిన ఇండ్లపై సాంవత్సరిక అద్దె విలువలమీదను పన్నుల శ్రేణి స్థానాల ననుసరించి విధించుటకు ఉద్దేశించి యున్నారు. ఈ పన్నుల నిర్ణయ ప్రకటన తేదీ నుండి ఒక మాసము (30 దినములు) లోపల ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘంల చట్టము ప్రకారము తేదీ 1—4—1970 నుంచి విధింపబడును. ఈ దిగువ షెడ్యూలు దాఖలు ఆస్తి పన్నుల విధింపు విషయములో అక్షేపణలుగాని, సలహాలుగాని వున్న యెడల మున్సిపల్ కౌన్సిల్‌వారికి లిఖిత పూర్వకముగా దాఖలు చేయవలయును. సమాలములో రాబడిన సలహాలు, ఆక్షేపణలు మాత్రమే ఎరికలించి పరిశీలింపబడును

షెడ్యూలు 1. 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టములోని సెక్షను 85, 87ల ననుసరించిన్నీ, సదరుచట్టము క్రింద G.O. Ms No. 41తే 25—1—1968 గల రూల్సు ననుసరించిన్నీ తే 13—8—1969 ది గల G.O. MS. NO.677 లో జారీఅయిన సవరణల ననుసరించి న్ని ఈ క్రింద సూచించిన శ్రేణి స్థానాన (Gradation)వాటి కెదురుగా చూపించిన రేట్ల ప్రకారము పిఠాపురం పురపాలక సంఘ క్షేత్రములో గల కట్టడములు (భవనములు వగైరా) వాటిని ననుసరించిన స్థలములు.

(i) స్వంతదారువున్న కట్టడములకు మూలధనపు విలువ (Capital Cost) మీద ఈ క్రింది పుపహరించిన 1 (ఎ)షెడ్యూలు ప్రకారమున్నూ.

(ii) అద్దెకు యిచ్చిన కట్టడములు వాటి ననుసరించిన స్థలములకు సాంవత్సరిక అద్దె ననుసరించి 1 (బి) షెడ్యూలు ప్రకారమున్నూ అస్తి పన్ను విధింపబడును.

షెడ్యూలు—1 (ఎ)

భవనముల మూలధనపు విలువపై పన్ను విధింపు

ఆస్తిపన్ను వివరము		ప్రస్తుత పన్నురేటు	తే. 1—4—70 తేదీ నుండి ఆమలువరచగల రేటు మొత్తం 100 కి— సంవత్సరమునకు మూలధనపు విలువపైన 1 రూ. నుండి 5,000 వరకు	5,001 నుండి 10,000 వరకు	10,001 నుండి 15 000 వరకు	15 001 నుండి 20,000 వరకు	20,001 నుండి 30 000 వరకు	30,001 నుండి 40,000 వరకు	40,000 పైబడి
1 సాధారణ పన్ను	జీతంలేని కుటుంబాలు	0—16	0—20	0—24	0—28	0—32	0—36	0—40	
2. నీటి మరియు మురుగు కాల్వ పన్ను		0—08	0—10	0—12	0—14	0—16	0—18	0—20	
3. స్కావింజింగు పన్ను		0—04	0—05	0—06	0—07	0—08	0—09	0—10	
4. లైటింగు పన్ను		0—12	0—15	0—18	0—21	0—24	0—27	0—30	
100 కి సంవత్సరమునకు మొత్తం		0—40	0—50	0—60	0—70	0—80	0—90	1—00	

షెడ్యూలు 1 (బి)

భవనముల సాంవత్సరిక అద్దె విలువపై పన్ను విధింపు

ఆస్తి పన్ను వివరం	ప్రస్తుతపు రేటు సం॥నకు	తే. 1-4-70 తేది నుండి సాంవత్సరిక అద్దె విలువ శ్రేణులపై ప్రతి 100 రూ. అద్దెకు తరుం 1 కి విధింపబడు పన్ను 1రూ నుండి 300 వరకు	301 నుండి 600 వరకు	601 నుండి 900 వరకు	901 నుండి 1500 వరకు	1501 నుండి 2000 వరకు	2001 నుండి 2500 వరకు	2500 పైబడి
1. సాధారణ పన్ను	8-00	7-60	7-80	8-00	8-20	8-40	8-60	8-80
2. నీటి మురుగుకాల్వ పన్ను	4-00	3-80	3-90	4-00	4-10	4-20	4-30	4-40
3. స్కావింజింగు పన్ను	2-00	1-90	1-95	2-00	2-05	2-10	2-15	2-20
4. లైటింగు పన్ను	5-00	5-70	5-85	6-00	6-15	6-30	6-45	6-60
	19-00	19-00	19-50	20-00	20-50	21-00	21-50	22-00

ఒకే కట్టడములో స్వంతదారు వారుకొను భాగమునకు మూల ధనపు విలువపైనను, అద్దెకు యిచ్చిన భాగమునకు సాంవత్సరిక అద్దె విలువపైనను పన్ను విధింపు చేయబడును.

షెడ్యూలు II

1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టములోని సెక్షన్ 85 (3) మరియు సవరించబడిన రూల్సు ప్రకారము ఇండ్లను ననుసరించి యుండు, లేక వ్యవసాయమునకు ఉపయోగించు భూములు మినహా ఖాళీ స్థలములు వాటి మూల ధనపు విలువమీద ఈ క్రింద సూచించిన రేట్ల ప్రకారము పన్ను విధింపబడును.

ఆస్తిపన్ను యొక్క వివరము	ప్రస్తుతము వున్న సంవత్సరపు రేటు మూలధనపు కి మ్మిత్తపైన	ప్రస్తుతము సంవత్సరపు సరుకు రేటు	తే. 1—4—70 తేదీ నుండి విధింపబడు రేటు జాగా యొక్క మూలధనపు విలువపై 100కి సంవత్సరమునకు
1. సాధారణ పన్ను	100 కి	0—50	0—64
2. నీటి మరియు మురుగుకాల్వ పన్ను	100 కి	0—24	0—32
3. స్కావింజింగు పన్ను	100 కి	0—24	0—16
4. లైటింగు పన్ను	100 కి	0—60	0—48
		1—58	1—60

షరా:—అద్దెకు ఇవ్వబడిన స్థలములపై వాటి సంవత్సరపు అద్దెవిలువను మదింపుచేసి షెడ్యూలు I (బి)లో చూపించిన రేట్లప్రకారము అద్దె విలువపై సంవత్సరపన్ను నిర్ణయించబడును.

(1) ప్రాథమిక విద్యాచట్టము ననుసరించి విద్యా పన్ను భవనముల మరియు ఖాళీస్థలముల లక్షీలువపై (12½%) అనగా ⅛ వంతు విధింపుచేయబడును.

(2) 1960 వ. సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయములచట్టము క్రింద గ్రంథాలయ పన్ను ఒక రూపాయికి 0-04 పైసలు చొప్పున విధింపబడును.

(3) 1958 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఎరియాల చట్టముక్రింది పురపాలక సంఘ క్షేత్రములోగల భవనములపై సర్ ఛార్జీయున్నూ, గవర్నమెంటువారు ఎప్పటికప్పుడు చేసిన సవరణల ప్రకారము అమలుపరుచుగా విధింపబడును.

(4) 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టములోని సెక్షన్ 88 (5) ప్రకారము ఏ కట్టడము లేక స్థలము విలువ వడసగా రూ. 36/— రూ. 400/—లు అద్దె (సాంవత్సరపు) లేక మూలధనపు విలువలు మించని మదింపుగల అస్తులపై పన్ను మినహాయింపబడును. కాని సదరు అసామికి ఎలాంటి ఇతర కట్టడములుకాని లేక స్థలములుగాని లేక వ్యక్తిపన్ను లేక ఆదాయపు పన్ను చెల్లింపనట్టివారుగాగాని అయివుండవలెను.

(5) ది. 13—8—1969 తేదీగల G. O. MS నెం. 677 M. A లో జారీచేసిన రూలు 3 (I)లో నిర్ణయించబడిన కనిష్ఠ రేట్ల ప్రకారము ఇండ్ల మూల ధనపు విలువలు మదింపుచేయబడును.

(6) సదరు ఉత్తర్వుల ప్రకారము కట్టుబడి చేసిన కాలమును బట్టి ప్రతి భవనమునకు 50% నుండి 80% వరకు మూల ధనపు విలువపై పన్ను మినహాయింపులు చేసి పన్ను నిర్ణయించునపుడు విలువ కట్టబడును

(7) G. O. Ms. నెం. 41 M. A. తేది 25—1—1968 గల గవర్నమెంటు ఉత్తర్వులలో చెప్పబడిన

లోకసభలో రైల్వే బడ్జెట్ ప్రతిపాదన

(1 వ పేజీ తరువాయి)

వల్ల ప్రయాణీకుల నుంచి ఆదాయం పెరిగింది.

చతుర్థ ప్రణాళిక

చతుర్థ ప్రణాళికలో 430 బ్రాడ్‌గేజి, 218 మీటరుగేజి మెయిన్‌లైన్ డీసెల్‌లోకోమోటివ్‌లు, నూరు డీసెలు షంటర్స్, 340 బ్రాడ్‌గేజి ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లు, లక్ష వ్యాగన్లు, 6,400 స్టాండర్డు కోచీలు, 768 ఎలక్ట్రికల్ మల్టిపుల్‌కోచీలు, 50 రైలు కార్లు రోలింగ్‌స్టాక్‌గా వుండబడతాయి.

చతుర్థ ప్రణాళికలో రైల్వేలకు అవసరమైన విదేశ మారకద్రవ్యం 180 కోట్ల రూపాయలని అంచనా వేయబడింది. మూడవ ప్రణాళికలో అవసరమైన విదేశ మారక ద్రవ్యం కంటే ఇది 60 కోట్లు తక్కువ. అయితే, ఆ లంచనా రూపాయి మారకం విలువ తగ్గక పూర్వం చేసినట్టిది.

చతుర్థ ప్రణాళిక కాలంలో రైల్వేల అభివృద్ధికి అవసరమైన 1525 కోట్ల రూపాయలలోను 940 కోట్లు రైల్వే శాఖ సమకూర్చుకోవాలన్న అవగాహనపైనే రైల్వే శాఖకు చెందిన చతుర్థ ప్రణాళిక ఆమోదింపబడిందని శ్రీ నందా చెప్పారు.

1970-71 లో ప్రయాణీకుల సంఖ్య మూడుశాతం, ఇతర రవాణాలో రెండు శాతం, వస్తుసామగ్రి రవాణాలో 7.6 మిలియన్ల టన్నుల అభివృద్ధి వుండగలదని శ్రీ నందా లంచనావేశారు. ప్రయాణీకుల చార్జీలు, రవాణా చార్జీల హెచ్చింపువల్ల వచ్చే ఆదాయాన్ని లక్ష్యవేసుకొనకుండానే వచ్చే ఏడాది 983 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని శ్రీ నందా పేర్కొన్నారు. అంటే వర్తమాన సంవత్సరంకంటె 32½ కోట్ల రూపాయల అధికమన్నమాట. అయితే, రైల్వేశాఖ నిర్వహణ వ్యయం 17.94 కోట్లు అధికంకాగిలదు.

బడ్జెట్టుపై విమర్శలు

(1 వ పేజీ తరువాయి)

బయటపెడుతుందని.రానున్న జనరల్ బడ్జెట్ ఎలా వుంటుందో సూచిస్తున్నదని అన్నారు.

శ్రీ ఆనందన్ నంబియార్

మార్క్సిస్టు సభ్యులు శ్రీ కె. ఆనందన్ నంబియార్ ప్రసంగిస్తూ, ఈ ఏడాది ప్రతిపాదించిన రైల్వే చార్జీలు, రవాణా చార్జీల పెంపువల అవాంఛనీయమని, ఈ తరహా ఆదాయం వడిన ప్రజలకు ఇవి మరింత హాని చేకూర్చుతాయని, వస్తువుల ధరలు కూడా పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుత రైల్వే వ్యవస్థను పూర్తిగా తనిఖీచేసి, దాని పాలనా వ్యవస్థలో తీవ్రమైన మార్పుతేవాలని ఆయన అన్నారు.

శ్రీ జార్జి ఫెర్నాండెజ్

ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మాట్లాడుతూ, బడ్జెటులో కొత్తదనం ఏమీలేదని, చార్జీల, పెరుగుదలవల్ల మూడవ తరగతి, సాధారణ ప్రయాణీకులు బాధపడడం తప్పనిసరి అని అన్నారు. సామాన్య ప్రజానీకానికి రైల్వే చేసే సేవలో ఏమాత్రం అభివృద్ధి గోచరించ లేదన్నారు.

సామాన్య మానవుని స్వల్ప ఆదాయంపై మరొక దాడి

స్వతంత్ర పార్టీ సభ్యులు శ్రీ ఎస్. కె. కర్యారయ్య ప్రసంగిస్తూ. "సామాన్య మానవుని స్వల్ప ఆదాయాలపై రైల్వే బడ్జెటు మరొక దాడి కాగలదన్నారు.

తాము మాత్రమే సామాన్య మానవునికి ఇతోధికంగా తోడ్పడగలమన్న శ్రీ పతి ఇందిరా గాంధి ప్రభుత్వ స్వోత్కర్షలను రైల్వే బడ్జెట్టువమ్ముచేసింది." అని ఆయన అన్నారు.

సోషలిస్టు వ్యతిరేక బడ్జెటు

నేడు ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్టు ప్రభుత్వం తాను అనుసరిస్తున్నానని చెప్పుకొంటున్న సోషలిస్టు విధానాలకు పూర్తిగా వ్యతిరేకమని జనసంఘ్ చీఫ్ విప్ శ్రీ చాంద్ గోయల్ విమర్శించారు. రెవిన్యూలో ఉన్నట్లిన్న భారీలోటు, వక్రమైన ప్లానింగ్, రైల్వే పాలనా వ్యవస్థలో అస్వస్థస్థితి ఫలితమని ఆయన చెప్పారు.

శ్రీ పెండెకంటి వెంకట సుబ్బయ్య

ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈ వెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రసంగిస్తూ, రైల్వే బడ్జెట్ "తీవ్ర నిరాశ" కల్గించిందన్నారు మూడవ తరగతి టిక్కెట్టు చార్జీల పెరుగుదలవల్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

రవాణా చార్జీల పెరుగుదలవల్ల సరుకుల రవాణా తగ్గిపోవడమేకాక ప్రయివేటు రంగంలోని రోడ్డురవాణా పెరుగుదలకు, స్వార్థశక్తులకు దోహదం చేస్తుందని ఆయన అన్నారు.

శ్రీ హిరేన్ ముఖర్జీ

చార్జీలను పెంచడం దురదృష్టమని మిత వాద కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్ ముఖర్జీ విమర్శించారు.

ప్రజాస్వామిక కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి కారదాముఖర్జీ ప్రసంగిస్తూ టిక్కెట్టు, రవాణా చార్జీలు పెరుగుదల ప్రత్యేకించి ప్రత్యేక్షణ నీతికి దారి తీస్తుందేమోనని హెచ్చరించారు.

శ్రీ చెన్నారెడ్డి తీవ్ర హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 22—ప్రత్యేక తెలంగాణా కోర్కెను కేంద్రం గుర్తించవిరాకరిస్తే ఎవరివల్ల కంట్రోల్ చేయసాధ్యం కానంతగా తీవ్ర పరిస్థితిని ప్రజలు సృష్టించుగలరని ప్రజాసమితి అధ్యక్షులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు హెచ్చరించారు.

ప్రత్యేక తెలంగాణా లేదా ప్రజాభిప్రాయ సేకరణ మినహా ఏదీ ప్రజలను సంతృప్తి పరచజాలదని అన్నారు "రక్తపాతం లేదా తెలంగాణా ప్రజల బాధలు పడడాన్ని" ప్రధాని అనుమతించరని ఆశిస్తున్నామని, ఈ విషయం జరిగే పోరాటం దీర్ఘకాలం వుండదని అన్నారు.

వచ్చే మే నెల నాటికి ఏదో ఒక నిర్ణయం జరగగలదని అన్నారు.

ప్రధాని ఇందిరతో శ్రీ వి.బి. రాజు చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21— తెలంగాణా ఐక్యసంఘటన నాయకుడు శ్రీ వి. బి. రాజు నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని తెలంగాణా సమస్యపై దాదాపు 15 నిమిషాలసేపు చర్చించారు.

ప్రాంతీయసంఘం అధికారాల విస్తరణ, తెలంగాణా మిగులు నిధుల నిర్ణయంపై కేంద్రప్రభుత్వం ఇటీవల చేసిన ప్రకటన తెలంగాణా ప్రజలను సంతృప్తిపరచజాలదని ప్రధానికి ఆయన వివరించినట్టు తెలుస్తున్నది

హైదరాబాద్‌లో ప్రజాసమితి ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22— నేటి సాయంత్రం ఇక్కడ జేగిండబార్ చౌరాస్తా మంచినగరశాఖ ప్రజాసమితి సదస్సు జరగనున్న జుమిరత్ బజార్ వరకు సుమారు మూడుమైళ్ళు పొడవు ఊరేగింపు జరిగింది.

ఈ ఊరేగింపులో ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, నగరమేయరు శ్రీ లక్ష్మీనారాయణ, విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్‌తోపాటు కాసన సభ్యులు శ్రీ అంజయ్య, ఇద్రవిశాల్ పిట్టి, శ్రీ నూకల నరోత్తరెడ్డి ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

ఊరేగింపులో శ్రీ బ్రహ్మానందరెడ్డికి వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణా నినాదాలు కోరుతూ వినాదాలు ఇచ్చారు.

జుమిరత్ అవరణలో జరిగిన బహిరంగ సభకు శ్రీ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. వేలాది ప్రజలు సభకు హాజరయ్యారు.

అదిలోనే తమలో అగ్నివుందని, నేటి అగ్నిప్రజ్వలనం' అది మాంటంగా రగిలిందని అయన అన్నారు.

ప్రస్తుతం వున్న ప్రశాంతి తుపాను వచ్చే ముందు వుంటే ప్రశాంతంత వంటిదని శ్రీ చెన్నారెడ్డి అభివర్ణించారు.

సముద్రజలాలలో పెట్రోల్ అన్వేషణ

కాంబే సింధుశాఖలో మొదటి బావి త్రవ్వకానికి మార్చి 15 న ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— భావనగర్ నుంచి 46 కిలో మీటర్ల దూరంలో వున్న కాంబే సింధు శాఖలో మార్చి 15 న పెట్రోల్ బావి త్రవ్వకం ప్రారంభించడంతో పెట్రోల్ శోధనలో భారతదేశానికి నవ శకం ప్రారంభ మవుతుంది.

ఈ బావి త్రవ్వకం వార్తను ప్రకటిస్తూ శుక్రవారం, సహజ వాయువుల కమిషన్ చెయిర్మన్ బి. జె. ఆన్సన్, మొదటి త్రవ్వకాలలో సముద్ర జలాలలో పెట్రోల్ లభ్యమయేట్టు పుంటే దేశసౌభాగ్యంలో నూతనాధ్యాయం ప్రారంభం కాగలదని చెప్పారు.

అక్కడ సాధించిన అనుభవంతో తమతో నది ముఖద్వారం వద్ద మరొక బావి త్రవ్వకం ప్రారంభించగలరని ఆయన చెప్పారు.

డ్రిల్లింగ్‌కు అవసరమైన ప్లాట్‌ఫారం నిర్మించడం పూర్తిఅయినట్టు అయన చెప్పారు.

వెంకటపల్లి వద్ద లారీ ప్రమాదం

ఐదుగురి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 23— అనంతపురం జిల్లా వెంకటపల్లి సమీపంలో మెన్న శనివారంనాడు ఒరిగిన లారీ ప్రమాదంలో అయిదుగురు మరణించారు. మరొక అయిదుగురు గాయపడ్డారు.

లారీ డ్రైవర్, క్లీనర్ ఎదురోవున్నట్టు పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారం ద్వారా తెలియ వచ్చింది.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి, పి. చాలిహా అస్వస్థత

షిల్లాంగ్, ఫిబ్రవరి 22— అస్సాం, ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నేడు శ్వాసకోస వ్యాధిపల్ల అస్వస్థులైనారు. పూర్తి విశ్రాంతి గైకొనాలని డాక్టర్లు ఆయనకు సలహా ఇచ్చారు.

బీహార్‌లో పంచదార పరిశ్రమ జాతీయకరణ

ముఖ్యమంత్రి చే సూచనప్రాయంగా వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

పంచదార ఫ్యాక్టరీల జాతీయకరణకు బీహార్ కూడా త్వరలో చర్యలు గైకొనవచ్చు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ సూచనప్రాయంగా ఈ విషయం తెలియజేశారు.

పొరుగునవున్నఉత్తరప్రదేశ్‌లోగైకొన్న చర్యల ప్రభావం బీహార్‌పై కూడా పడజాయి అయన అన్నారు.

పంచదార మిల్లుల స్వాధీనం గురించి వివేదికను సమర్పించడానికి బీహార్ ప్రభుత్వం కూడా త్వరలో కమిటీని నియమించవున్నది.

కాంగ్రెస్‌లోని రెండు వర్గాల మధ్య సమైక్యత

శ్రీ నిజలింగప్ప ఆశాభావం

సిమ్లా, ఫిబ్రవరి 22 — కాంగ్రెస్‌లోని రెండు వర్గాలు ఎప్పుడో ఒకప్పుడు కలవగలవనే ఆశాభావాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప వ్యక్తపరిచారు.

రెండు వర్గాల మధ్య సమైక్యత సాధిస్తే ప్రధానిగా శ్రీమతి ఇందిరా గాంధి 1972 ఎన్నికల వరకు కొనసాగ గలదని ఆయన అన్నారు.

వచ్చే సాధారణ ఎన్నికల తరువాత కేంద్రంలోను, పెక్కు రాష్ట్రాలలోను మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడగలవని అన్నారు.

కమ్యూనిస్టులు, కమ్యూనిస్టేతరులకు శ్రీమతి ఇందిరా గాంధి దూరంగా వుండాలని ఆయనకోరారు.

బీహార్, యు. పి. లలో రాష్ట్రపతి పరిపాలన ఏర్పడవచ్చునని ఆయన అన్నారు.

భాష్పవాయు ప్రయోగం

(1 వ పేజీ తరువాయి)

పోలీసు కంట్రోల్ రూము వద్ద చెదరగొట్టబడిన జనసమూహం బషీర్‌బాగ్‌విలోని కొన్నికార్యాలయాలకు వెళ్ళి విధ్వంసక చర్యలకు పూనుకున్నట్టు తెలుస్తున్నది.

బషీరాబాగ్‌లోని వాలుగు కార్యాలయాలకు వెళ్ళి పైకప్పు, ఫర్నిచర్‌ను తగులబెట్టినట్టు తెలియవచ్చింది.

కాంట్రోలర్ ఆఫ్ ఎగ్జిమినర్స్ కార్యాలయంలో రెండు సైకిళ్ళు అక్కడి స్టాండును తగులబెట్టినట్టు తెలుస్తున్నది.

హైదర్ గూడాలో ఒక అడ్వొకేట్ ఇంటిలో ఫర్నిచర్, రికార్డులు, టైప్ రైటర్‌లను దహనంచేసినట్టుతెలియవచ్చింది.

పాత ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్‌కు సమీపంలో రోడ్డుకు అడ్డంగా మునిసిపాలిటీవారి చెత్తకుండీలను, పెద్ద రాళ్ళను పెట్టారు. అక్కడే కోట్ది దూరంలో నాలుగురోడ్ల కూడలిలో పెద్దపెద్ద మొద్దులు తీసుకవచ్చి రావణ కాష్ఠం వేశారు.

గౌరిగుడాలో కొందరు ప్రదర్శకులు పోలీసులపై సాంసీసాలు విసరినట్టు తెలుస్తున్నది.

నగర పాలక సంఘం సిబ్బంది సమ్మె

నగర మేయర్ శ్రీ ఎమ్. లక్ష్మీనారాయణ అరెస్టుకు నిరసనగా నగర పాలక సంఘం సిబ్బంది సుమారు రెండువేల మంది సమ్మె చేశారు.

ఖమ్మంలో లాఠీచార్జి

ఖమ్మంనగరాలలో మృతివీరుల మృతి చిహ్నాలను ఏర్పాటుచేస్తున్న సందర్భంగా ఖమ్మంలో నేడు పెద్ద ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో పాల్గొన్న ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జిచేయగా ఎనిమిదిమంది విద్యార్థులు గాయపడినట్టు ప్రజాసమితి వర్గాలద్వారా తెలుస్తున్నది.

తెలంగాణా ప్రజాజీవితంలో చారిత్రక సంఘటన

స్మృతి చిహ్నాల శంకుస్థాపనపై శ్రీ ఎం. చెన్నారెడ్డి నివాళులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23— ఇక్కడ గన్‌పార్కు వద్ద తెలంగాణా మృతవీరుల స్మారక స్థూపానికి శంకుస్థాపన చేయడం తెలంగాణా ప్రజల జీవితంలో చరిత్రాత్మక సంఘటన అని ప్రజాసమితి అధ్యక్షులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేను కీర్తించారు.

మేయర్ శ్రీ ఎస్. లక్ష్మీనారాయణకు, మున్సిపల్ కార్పొరేషన్‌కు డాక్టర్ రెడ్డి మనః పూర్వకంగా అభినందించారు.

కార్పొరేషన్‌కు చెందిన స్థలంలో మేయర్ వ్యయ బద్ధంగా స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేశారని, అందుచేత శంకుస్థాపన ఫలకాన్ని తొలగించడం వల్ల పౌర సంఘం. రాష్ట్ర ప్రభుత్వంపై కోర్టులో రిట్ వేయడానికి తాపిచ్చిందని పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

శంకరపల్లి రైల్వే స్టేషన్‌పై దాడి

తెలంగాణా ఆందోళన కారులు నేడు హైదరాబాద్‌కు దాదాపు యాభై కిలో మీటర్ల దూరంలోవున్న శంకరపల్లి రైల్వేస్టేషన్‌పై దాడిచేసి పిడ్బ్లిక్ పాలను, గోదుగడ్డియారాన్ని తదితర సామగ్రిని ధ్వంసం చేసినట్టు రైల్వే వర్గాలు తెలియజేశాయి.

శంకరపల్లి వద్ద రోడ్డురవాణా సంస్థ బస్సును కూడా నష్టపరిచారు.

నగర శివార్లలోగల బోలారం బజార్ స్టేషన్ వద్ద ఆందోళన కారులు ఒక సరఫరా లారీలు, ఖాళ్వా ప్యాసింజర్‌పై రాళ్లు రువ్వారు.

హైస్కూలు, కళాశాల విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

నేడు, వచ్చే బుధవారం నాడు తరగతులు బహిష్కరించాలన్న పిలుపు ప్రకారం ఎనిమిదిమంది కాసన సభ్యులు నేడు ఆధికార పక్షం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్ రామ్‌ను, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొన్నారు.

మధ్యప్రదేశ్ నాయకులు కేంద్ర నాయకులకు మెమొరాండం సమర్పించారు.

శ్రీ ఎస్. సి. శుక్లా నాయకత్వాన పార్టీ ప్రతిష్ట రోజురోజుకు దిగదాడుతున్నదని, శ్రీ శుక్లాకు వ్యతిరేకంగా వున్న వర్గానికి లెజిస్లేచర్‌పార్టీలో మెజారిటీ వున్నదని వారు కేంద్ర నాయకులకు వివరించారు.

మధ్యప్రదేశ్‌లో పార్టీ చిన్నాభిన్నం కాకుండా నివారించడానికి పార్టీ నాయకత్వం మార్పుకు సమ్మతించాలని కేంద్ర నాయకులను కోరారు.

కావూరులో మహిళా మండలికి భవనం

రేపల్లె, ఫిబ్రవరి 23— ఇటీవల రేపల్లె తాలూకా కావూరులోని లక్ష్మీ మహిళామండలి నూతన భవన నిర్మాణానికి గుంటూరుజిల్లా కలెక్టరు భార్య శ్రీమతి క్యామా వెంకట రత్నం శంకుస్థాపన చేశారు.

సభకు తెనాలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఐ. నరసింహారావు అధ్యక్షత వహించారు.

సభలో గుంటూరుజిల్లా ఎరిపట్ల కెక్టరీ శ్రీ రెడ్డితో భవన నిర్మాణ అంచనా వ్యయ వివరాలను తెలిపారు.

మహిళామండలి అధ్యక్షురు శ్రీమతి తుమ్మల వీరాలక్ష్మి. సెక్రటరీ శ్రీమతి చుండ్రు నాగేంద్రమ్మ భవన నిర్మాణానికి ఇచ్చిన గ్రాంటు చాలదని, ఇంకా మ్యాచింగ్ గ్రాంటును మంజూరుచేయవలెనని కలెక్టరును కోరారు.

ఇటీవల శ్రీ నాగిరి శాలయ్యగారు మహిళా మండలివారు ఏర్పాటాదాలను తెలిపారు.

కొన్ని హైస్కూల్స్, కళాశాలల విద్యార్థులు నేడు తరగతులకు హాజరు కాలేదు.

హైదర్ గుడాలోని కంపెనీల రిజిస్ట్రార్ కార్యాలయంపై దాడి

హైదర్‌గుడా ఎస్టేట్ భారత ప్రభుత్వ కంపెనీల రిజిస్ట్రార్ కార్యాలయం కూడా దాడికి గురైంది

ఆఫీసులో కైపైకైట్ల, టైప్‌రైటర్ యంత్రాలను ఆందోళన కారులు ధ్వంసం చేశారని రిజిస్ట్రారు చింపిపేశారని, ఎస్పి టర్, టిటికి లుంబలను ఇద్దరు కొట్టారని ఆఫీసు ప్రతినిధి తెలిపారు.

ఎరిపిల్ కమిషనర్ కార్యాలయంలోని కాగితాలు షెడ్డును దహనం చేశారని ఆఫీసు ప్రతినిధి చెప్పారు.

కొన్ని ఫోటోలోని కొట్టిపై అద్దంకులు ఏర్పరచారు. ఆందోళన కారులు కొన్ని స్థలాలలో రోడ్డు మధ్య బారాలో చెట్ల చెదారం వేసి అగుల పెట్టారు.

యు. పి. లో పంచదార మిల్లుల జాతీయకరణ

ముఖ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 యు.పి.లో పంచదార ఫ్యాక్టరీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి నిర్ణయం గైకొనడం జాతీయకరణ కాదని, క్రమంగా రైతులకే ఫ్యాక్టరీల యాజమాన్యం అప్పగించడం వంటిదని ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడు వివరించారు.

అయితే పంచదార ఫ్యాక్టరీల నిర్వహణలో ప్రభుత్వంకూడా భాగస్వామ్యం స్వీకరిస్తుందని అయిన అన్నారు.

అదు ఎకరాల లోపు భూములపై శిస్తురద్దు చేయడానికి ఆయన ప్రాతికూల్యం వ్యక్తపరిచారు. ఇది రాజకీయ ఎత్తుగడ అని అన్నారు.

శిస్తు రద్దువలన రైతులకు వచ్చే ప్రయోజనం ఏమీవుండదని అన్నారు.

వేలాది మహారాష్ట్ర మహిళలు ఆగాఖాన్ ప్యాలస్ సందర్శన

కస్తూర్‌బా వర్ధంతి సందర్భంగా

పూనా, ఫిబ్రవరి 22—గాంధీజీ ఒకప్పుడు జైలుశిక్ష అనుభవించిన కస్తూర్‌బా గాంధి సమాధిగల ఆగాఖాన్ ప్యాలెస్, దేశంలో సంవత్సరం పొడవునా జరిగిన గాంధి శత జయంతి ఉత్సవాలకు చక్కటి శోభ చేకూర్చి పెట్టింది.

శత జయంతి కాలంలో పెల్లి విరిసిన గొప్ప చైతన్యానికి ప్రతీకగా మహారాష్ట్ర వ్యాప్తంగా వేలాది మహిళలు ఈ ప్యాలస్ వద్ద జరిగిన ర్యాలీ ప్రదర్శనకు హాజరైనారు. ఈ సందర్భంగా కస్తూర్‌బా గాంధికి తమ స్మృత్యంజలి ఘటించారు. నేడు కస్తూరిబా వర్ధంతి.

మధ్యప్రదేశ్ అధికారపక్షం కాంగ్రెసు నాయకత్వం మార్పు: అధిష్ఠానవర్గానికి ప్రత్యర్థి వర్గం అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

మధ్యప్రదేశ్ అధికారపక్ష కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం మార్పుకు అనుమతించాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్ సింగ్ నేడు కాంగ్రెసు అధిష్ఠానవర్గాన్ని కోరారు.

శ్రీ గోవింద నారాయణ్‌సింగ్, మరి ఎనిమిదిమంది కాసన సభ్యులు నేడు అధికార పక్షం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్ రామ్‌ను, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొన్నారు.

మధ్యప్రదేశ్ నాయకులు కేంద్ర నాయకులకు మెమొరాండం సమర్పించారు.

శ్రీ ఎస్. సి. శుక్లా నాయకత్వాన పార్టీ ప్రతిష్ట రోజురోజుకు దిగదాడుతున్నదని, శ్రీ శుక్లాకు వ్యతిరేకంగా వున్న వర్గానికి లెజిస్లేచర్‌పార్టీలో మెజారిటీ వున్నదని వారు కేంద్ర నాయకులకు వివరించారు.

మధ్యప్రదేశ్‌లో పార్టీ చిన్నాభిన్నం కాకుండా నివారించడానికి పార్టీ నాయకత్వం మార్పుకు సమ్మతించాలని కేంద్ర నాయకులను కోరారు.

ఇజ్రాయెల్‌కు వెళ్లే సరకుల రవాణా విమానాలు

రెండు బ్రిటిష్ సంస్థలచే రద్దు

లండన్, ఫిబ్రవరి 23—ఇజ్రాయెల్‌కువెళ్లే సరకు రవాణా విమానాలను రద్దు చేసినట్టు బ్రిటన్‌కు చెందిన రెండు ప్రభుత్వ విమాన సంస్థలు-బ్రిటిష్ యూరోపియన్ ఎయిర్‌వేస్ బ్రిటిష్ ఓవర్సీస్ ఎయిర్‌వేస్ కార్పొరేషన్ నేడు ప్రకటించాయి.

టెల్‌అవీవ్‌కు రొమ్మిదిమంది నిబ్బంది. 38 మంది ప్రయాణీకులతో వెడుతున్న స్విస్ జెట్ విమానం నిన్న బ్రద్దలై పోవడంతో ఈ చర్య గైకొన్నారు.

సరకు రవాణా విమానాలు ఎంతకాలం రద్దు అవుతాయో బ్రిటిష్ యూరోపియన్ ఎయిర్‌వేస్ సంస్థ చెప్పలేదంటలేదుగాని, బి. ఓ. ఎ. సి. ప్రతినిధి ఈ రద్దు 48 గంటల పాటు వుండగలదని ప్రకటించారు.

త్వరలో కేంద్రంచే తీవ్ర సంస్కరణలు

కలకత్తా సభలో శ్రీ డి. సంజీవయ్య వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 22—

బ్యాంకుల జాతీయకరణతోపాటు మరి అయిదు అభ్యుదయ చర్యలను వచ్చే మార్చి నెల అంతంలోగా గైకొనాలని భారత ప్రభుత్వం సంకల్పించినట్టు కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ చెప్పారు.

గాంధి శత జయంతి ప్రదర్శన సందర్భంగా కలకత్తా నైఋతి ప్రాంతంలోకి కిడ్డర్‌పూర్ వద్ద అధికార కాంగ్రెసు వర్గం ఏర్పాటుచేసిన సభలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ, ఈ అయిదు చర్యలు సాధారణ భీమా జాతీయకరణ, పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు, డిగ్రీమతి, హోల్‌సేల్ వర్తకాల స్వాధీనం, ప్రివీపర్సుల రద్దు అని వివరించారు.

పోషణలోపం స్థానపరుడు సంబంధించిన చర్యలు, సంప్రతింపులు, తీర్మానాలు ఇప్పటి వరకు కాగితంపైన మాత్రమే కలవని, నవోత్తేజిత యువక నాయకత్వం వీటిని అమలు జరగగలదని కేంద్రమంత్రి అన్నారు.

రాజమండ్రిలో మరొక నాటక సంఘం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 23— నాంఘిక నాటకాలను, పౌరాణిక నాటక సమాజాలవారిని ప్రోత్సహించడం ప్రధానోద్దేశంగా 'శ్రీ మురళీకృష్ణ కళాపరిషత్తు'అనే నూతన సంస్థను మొన్న ఇక్కడ ఏర్పరచారు.

ఈ సంస్థ తరపున వచ్చే ఏప్రిల్ 15 నుంచి 20 వ తేదీ వరకు ఆరురోజులపాటు నాటకాల పోటీ ప్రదర్శనోత్సవాలను స్థానిక ఇన్నిస్‌పేట యాదవుల రామాలయ ప్రాంగణంలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో నిర్వహిస్తారు.

పోటీలకు దరఖాస్తులు ఈ నెల 28 వ తేదీ లోపుగా పంపవలసివున్నది. వచ్చే నెల అయిదవ తేదీనుంచి ప్రాథమిక పరీక్షల ప్రారంభమవుతుంది. మార్చి మూడవ వారంలో స్క్రూటినీ ప్రారంభమవుతుంది. స్క్రూటినీలో నెగ్గిన ప్రతి నాటకానికి రు. 58 నగదును బహూకరిస్తాడు.

స్థానిక ఇన్నిస్‌పేట మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలులో జరిగిన సమావేశంలో పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ బూర శాంతారావు వివరాలను తెలియచేశారు. సమావేశానికి ప్రెసిడెంటు శ్రీ బూర సీతారామయ్య అధ్యక్షత వహించారు.

పూర్వ విద్యార్థి సంఘం

రాజమండ్రి, ఫిబ్రవరి 23— శ్రీ వీరేశలింగ ఆస్తికోన్నత పాఠశాల పూర్వవిద్యార్థి సంఘంవారు ఇటీవల శ్రీ ఎం. వి. రామారావు జాదారి అధ్యక్షతన సమావేశమై వచ్చేనెల 15 వ తేదీన పూర్వవిద్యార్థి సంఘం వార్షికోత్సవాన్ని జరపడానికి నిర్ణయించి అందుకై కమిటీని ఏర్పరచారు.

ఆర్యాపురం కోపరేటివ్ బ్యాంకు మాజీ కార్యదర్శి మృతి

రాజమండ్రి, ఫిబ్రవరి 23— ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంకు సెక్రటరీగా చిరకాలంగావుంటూ బ్యాంకు అభివృద్ధికి అమితశ్రమ కృషిచేసి ఇటీవలనే పదవీ విరమణ చేసిన శ్రీ అజ్జరపు మాణిక్యం (65) గుండెపోటుకు లోనయి మొన్న మృతి చెందారు.

ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు.

మరొకరి కాలధర్మం

రిటైర్డు పోస్టుమాస్టర్ శ్రీ పదవాడ గవర్య తమ 71వ ఏట వీరభద్రపురంలో 13వ తేదీన హృద్రోగంవల్ల మరణించారు. ఆయనకు భార్య, ముగురు కుమారులు, నలుగురు కుమార్తెలు వున్నారు.

రాజమండ్రి హోంగార్డు సేవకు ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి ఫిబ్రవరి 23— ఉన్నత ప్రమాణాలకు పేరొందిన రాజమండ్రి హోంగార్డు హోదాలో కూడా అధికత్వతి సాధించి ప్రమాణాలు ఎడిపోకుండా కాపాడుకోవలసిన బాధ్యత దాగుంటే నగర హోంగార్డును ఇంకా పెంచే అవకాశాలు పరిశీలించగలమని హోంగార్డు డి.ఐ.జి. పోలీసు సంక్షేమాధికారి శ్రీ జె. ఎస్. సల్దానా మొన్న పట్టణ హోంగార్డునుద్దేశించి ఉపన్యసించారు.

స్థానిక రిజర్వు పోలీసు గ్రౌండ్సులో హోంగార్డు కంపెనీలను తనిఖీచేసి వారు సమర్పించిన గౌరవ వందనాన్ని శ్రీ సల్దానా స్వీకరించారు.

శ్రీ సల్దానాతో డి. ఎస్. పి. శ్రీ ఎస్. వి. నరసింహులు. హోం గార్డు డి.ఎస్.పి. శ్రీ బి. ఉమామహేశ్వరరావు, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీ బి.ఆర్. వర్మ, కంపెనీ కమాండర్ శ్రీ సాదనాల నరసింహమూర్తి స్వాగత మిచ్చారు.

ఒరిస్సా కాంగ్రెస్‌లో చీలిక

కటక్, ఫిబ్రవరి 22—

ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్, అధికార కాంగ్రెస్‌కు పద్దతు నిస్తూ మెజారిటీ ఓటుతో తీర్మానించిన దృష్ట్యా ప్రతిపక్ష కాంగ్రెస్ మద్దతుదార్లు వైదొలగిన ఫలితంగా ఒరిస్సా కాంగ్రెస్‌లో చీలిక ఏర్పడింది.

నిన్న రాత్రి పి. సి. సి. కార్యవర్గం ఆమోదించిన ఈ తీర్మానాన్ని నేడు పర్యవసన్న సమావేశంలో శ్రీ బిజూపట్నాయక్ ప్రతిపాదించగా, శ్రీ ప్రతాపచంద్ర మహంతి సమర్థించారు.

దాదాపు 50 మంది పి.సి.సి. సభ్యులు సమావేశానికి హాజరైనారు. చేతులు ఎత్తడం ద్వారా జరిగిన ఈ ఓటింగ్‌లో ఎనిమిదిమంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు చేశారు.

ప్రతిపక్ష కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటుచేసిన వారిలో పి.సి.సి. మాజీ అధ్య

శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం

శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా

మహాశివరాత్రి బ్రహ్మోత్సవము

మహాశివరాత్రి బ్రహ్మోత్సవము మార్చి నెల 1 తేదీనుంచి 12 తేదీ వరకు అతి వైభవముగా యీ క్రింది యుత్సవములతో జరుపబడును. ఈ సంవత్సరం రాత్రి కాలములలో హరికథా కాలక్షేపములు, కరగం కావడి పోక్ (Flok) డ్యాన్సులు, పాట కచ్చేరీలు, తెప్పోత్సవములు ప్రత్యేక కార్యక్రమములు యేర్పాటు చేయబడినవి. ప్రతిదినం శ్రీ శివపురి టి. ఆర్. ఎడ్యుకేషన్ అన్నామలై నగరు వారిచే మేళ కచ్చేరియున్నూ, మద్రాసు సేంజి సుబ్రమణ్యం పార్టీచే బ్యాండు మేళములు యేర్పాటుచేయబడి యున్నవి. 7-3-70 ఉదయం 4 గంటలకు లింగోద్భవ అభిషేక దర్శనము 200 మందికి మాత్రమే. భక్తులెల్లరూ విచ్చేసి, మహాశివరాత్రి బ్రహ్మోత్సవములో పాల్గొని స్వామి వారి అనుగ్రహము పొందుదురని ప్రార్థించుచున్నాము.

2-3-70 తేది	శ్రీ స్వామివారి ధ్వజారోహణం.
6-3-70 తేది	మహాశివరాత్రి వందిసేవ.
7-3-70 తేది	రథోత్సవము.
8-3-70 తేది	కళ్యాణోత్సవం.
10-3-70 తేది	కైలాసగిరి ప్రదక్షిణము.

శ్రీకాళహస్తి తేది 20-2-70

ఇట్లు
(సం.) కె. కృష్ణమూర్తి,
పెయిడ్ ట్రస్టీ.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి అర్చక పరీక్షల బోర్డు

తిరుపతి

1970వ సంవత్సరము ఏప్రియల్ 28, 29, 30 తేదీలలో ప్రవేశ (అర్చక)వర (ఆచార్య), ప్రవర (మహాదాచార్య) అర్చక పరీక్షలు వైఖానస, పాంచరాత్ర, శైవ, స్మార్త ఆగమములలో, కాళహస్తి, తెనాలి, సింహాచలము, వేములవాడ, యాదగిరి గుట్ట, నగరములు (సెంటరులు)లో జరుపబడును.

ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు కాదలచిన అర్చకులు పరీక్షలకు కావలసిన అప్లికేషన్ ఫారములు, ప్రాస్పెక్టస్‌ట ఈ దిగువచిరునామాకు వ్రాసి, 35 పైసల స్టాంపు అతికించిన 4½"×9" కవరును క్రింద కనపరచిన చిరునామాకు పంపించిన అప్లికేషన్ ఫారము ప్రాస్పెక్టస్ ఒక్కొక్కటిమాత్రము పంపింపబడును.

అప్లికేషన్ ఫారములు తిరిగి మా ఆఫీసునకు 10-3-70 తేదీ లోపు చేరవలెను. 10-3-70 తర్వాత వారము రోజులు అనగా 17-3-70 తేదీ లోపుగా లేటు ఫీజు రు. 2.00 తో తీసికొనబడును. తర్వాత వచ్చిన అప్లికేషన్ ఫారములు తీసికొనబడవు. రిజిష్టరు పోస్టు ద్వారా పంపుతూ, అప్లికేషన్ ఫారమునకు పరీక్షలకు రుసుము చెల్లించిన మనియార్డరు రశీదును జతపరచి పంపవలెను.

పైన కనపరచిన విధముగా పంపిన అప్లికేషన్ ఫారములు మాత్రము అంగీకరింపబడును.

చిరునామా :
ఆఫీసు ఆఫ్ ది చైర్మన్
బోర్డు ఆఫ్ ఎగ్జామినర్సు
ఫర్ కండక్టింగ్ అర్చక ఎగ్జామినేషన్స్
2 ఎక్స్‌టన్‌షన్ టి. టి. డి. సత్రము, తిరుపతి.

చైర్మన్,
బోర్డు ఆఫ్ ఎగ్జామినర్సు.

వట్టిచెరుకూరు గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

Roc No. 19/70 Dated 19-2-70

గుంటూరు తాలూకా వట్టిచెరుకూరు గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ నుదహరించిన పనులు చేయబడుగాను ది. 4-3-70 తేదీ గురువారము సాయంత్రము గం॥ 2-00 వరకు వట్టిచెరుకూరు గ్రామ పంచాయతీ ఆఫీసులో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే సీల్డు టెండర్లు స్వీకరింపబడి, అదేరోజు సాయంత్రం గం॥ 2-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కావలసినవారు ఆఫీసు పనిచేయువేళలందు తెలిసికొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	ఎస్టిమేటు	డిపాజిట్టు
		రు.	రు.
1.	గ్రామములోని రోడ్డు లైంమెటలుతో రిపేరుచేయుట	5000/-	250/-
2.	బురదగుంటమాలపల్లెలోని రోడ్లు లైంమెటలుతో రిపేరు చేయుట	1200/-	60/-
3.	మాదిగపల్లెలో రోడ్లు లైంమెటలుతో రిపేరుచేయుట	2800/-	140/-
4.	అయ్యన్నకుంటమాలపల్లెలోని రోడ్లు లైంమెటలుతో రిపేరు చేయుట	1800/-	90/-
5.	వాటరు ఇంజన్ షెడ్డుకు గోడలు విర్మించుట	2100/-	105/-
6.	హిందువుల స్మశానము మట్టితో రిపేరు చేయుట	1000/-	50/-
7.	బురదగుంటమాలపల్లెలోహరిజనుల స్మశానము మట్టితో మెరక చేయుట	550/-	27/-

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పిఠాపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువ తెల్పిన సామానులు 1970-71 సం॥రమునకు పిఠాపురం మునిసిపాలిటీకి సప్లయిచేయుటకొరకు ది. 12-3-70 సాయంకాలము గం. 4-00 ల వరకు కార్యదర్శి వారికిగాని లేక వారి అనుమతి పొందిన మరియొకరికిగాని చేరులాగున కోరబడుచున్నది.

వ॥ నెం	సామాను వివరము	చెల్లించవలసిన ధరావత్తు
1.	స్టేషనరీ మరియు టైప్‌రైటింగ్ సామానులు	75/-
2.	డూప్లికేటింగ్ సామానులు	75/-
3.	ప్రింటింగు మరియు బైండింగు పనులకు	50/-
4.	కన్సర్వెర్సీ సామానులు	200/-
5.	మైలదబ్బాలు మరియు బాటలు	200/-
6.	కొబ్బరినూనె మరియు సబ్బులు	200/-
7.	ఎఱువుల మేత సప్లయి చేయుటకొరకు	800/-
8.	ట్రాక్టరు నూనెలు	75/-
9.	దోమల నివారణకు "ఇండియన్ అయిల్"	200/-
10.	తెల్ల కిరసనాయిలు	50/-
11.	టీకాల సామానులు	50/-
12.	ఇంజనీరింగు మరియు టౌన్ ప్లానింగ్ సామాన్లు	50/-
13.	గుల్లమస్తు	150/-
14.	ఎడ్లకు నాడాలు	5/-
15.	1970-71 సం॥మునకు వీధిదీపముల బల్బులు సప్లయి నిమిత్తం	200/-
16.	" వీధి కిరోసిన్ దీపముల సప్లయి నిమిత్తం	50/-
17.	" ట్రిపిఆయిడల్ బండ్లు సప్లయిచేయు నిమిత్తం	225/-

సదరు పైన తెల్పిన సామానులు వివరములకు ఒక్కొక్క అయిటమునకు ఒక రూపాయి చొప్పున మునిసిపల్ ఆఫీసులో చెల్లించి షెడ్యూళ్ళు మునిసిపల్ ఆఫీసు నుండి పొందవలెను. దరావత్తులు మునిసిపల్ ఆఫీసునందు స్వయముగా చెల్లించుటగాని, స్టేట్ బ్యాంకు లేక ఆంధ్ర బ్యాంకు వారిచే డిమాండు డ్రాఫ్టులుగాని చేయవచ్చును. చెక్కులు పగ్గెరాయబడినవి పంపిన టెండర్లు ఆమోదింపబడవు.

21-2-70. సెక్రటరీ

సేల్స్‌టాక్స్ విధింపువల్ల అవినీతి, పన్నుల ఎగవేత

పెరగగలవని ప్రభుత్వానికి రాజమండ్రి వాణిజ్య మండలి సభ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, ఫిబ్రవరి 23—

సేల్స్‌టాక్స్‌వల్ల అవినీతి, పన్నుల ఎగవేత పెరుగుతాయని, అందుచేత దానిని ప్రవేశపెట్టే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవలెనని 18 వ తేదీన ఇక్కడ జరిగిన ఒహిరంగసభలో వర్తకప్రముఖులు హెచ్చరించారు.

వస్త్రాలు, పొగాకు, ఎంవదారమీద ఎడిషనల్ ఎక్సైజు డ్యూటీ స్థానే సేల్సు టాక్సు వేయవలెననే ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, దానివల్ల వర్తకులు ఇబ్బంది పడగలరని గుర్తు చేస్తూ మొన్న సాయంత్రం స్థానిక కోటగుమ్మంవద్ద వట్టణ వాణిజ్య మండలి ఆధ్వర్యాన జరిగిన సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

సభకు వాణిజ్య మండలి మాజీ ప్రెసిడెంటు శ్రీ సంపత్కుమార్ జంగ్ అధ్యక్షత వహించారు.

మరొక తీర్మానంలో, అయిదవ ఫైనాన్సు కమిషన్ సిఫార్సు ప్రకారం ప్రభుత్వం ఆ విధంగా చేయదలచినదని. కాని సిఫార్సుల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమ్మకపు పాటలు పెట్టి ఆదాయం చేకూర్చుకుంటున్నందున, ఇటువై వస్త్రాలు, పంచదార, పొగాకు మీద సేల్సుటాక్సు విధించనక్కర లేదని వారు స్పష్టీకరించారు.

తీర్మానాలను వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ ఆనాల వెంకటప్పారావు ప్రవేశపెట్టారు.

ప్రభుత్వం విధానాలను విమర్శిస్తూ సభలో సర్వశ్రీ కొవ్వూరి నాగిరెడ్డి, శ్రీకాకాళపు సత్యానందం, మేదూరి సత్యనారాయణ, గొల్ల సదాశివరావు, పల్లా నరసింహారావు, ఆర్. ఎస్. చలం, అడపా అప్పారావు, గ్రంథి సుబ్రహ్మణ్యం, దొంతంశెట్టి నాగేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీ ముద్రగడ సూర్యారావు వందన సమర్పణం చేశారు.

సేల్సుటాక్సు రద్దు చేయవలెనని నినాదాలు చేస్తూ, ఛాంబర్ ఆఫీసునుంచి కోటగుమ్మంవరకు నల్లజండాలను చేబూని ఊరేగింపు జరిపారు.

సంధ్యాల

సంధ్యాల, ఫిబ్రవరి 23— పంచదార, వస్త్రాలు, పొగాకు మొదలయిన వాటిమీద అదనపు పన్నులను రాష్ట్ర ప్రభుత్వం విధించనున్నందున పట్టణంలోని జవుళి, కిరాణా, బంగారు వ్యాపారులందరు తమ దుకాణాలను [illegible] నిరసనగా ఇటీవల హర్తాళ్ చేశారు. వస్త్రాలపై సేల్సుటాక్సు వేయకుండా ఉత్పత్తిదారులపైననే మరికొంత పన్నును అదనంగా వేయవలెనని జవుళి వ్యాపారులు కోరుతున్నారు.

తుని

తుని, ఫిబ్రవరి 23— పొగాకు, పంచదార, వస్త్రాలపై అదనపు పన్ను విధించవలెనని తలపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం చర్యను నిరసిస్తూ వట్టణంలో అన్నివ్యాపార సంస్థలను ఇటీవల మూసివేశారు. మొత్తం వ్యాపారమంతా స్తంభించినది.

కాళహస్తి

కాళహస్తి, ఫిబ్రవరి 23— ఇటీవల పట్టణంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వస్త్రాలపై విధించవలిసిన అమ్మకంపన్ను నిర్ణయానికి నిరసనగా జవుళి వర్తక సంఘం వారు శ్రీ పి. ఎం. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిపి ఆ పన్ను నిర్ణయం న్యాయంకాదని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆ నిర్ణయంపై రాష్ట్ర జవుళి వ్యాపార సంఘం ఆదేశానుసారం కాళహస్తిలోని జవుళి వ్యాపారస్థులు దుకాణాలను మూసివేసి హర్తాళ్ జరిపారు.

శ్రీకాకుళం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 23—ప్రభుత్వం వస్త్రాలపై అమ్మకంపన్ను విధించినందుకు నిరసనగా నగరంలో బట్టల వర్తకులందరు రాష్ట్ర వర్తక సంఘం పిలుపునందుకొని సంపూర్ణంగా మొన్న హర్తాళ్ జరిపారు. సాయంత్రం టౌన్‌హాల్ క్లబ్బు భవనంలో జరిగిన బట్టల వర్తకసంఘం సమావేశానికి మాజీ స్పీకరు శ్రీ ఆర్. ఎల్. ఎన్. దొర అధ్యక్షతవహిస్తూ, సామాన్య మానవుని జీవితం దుర్భరం అయిపోతున్న ఈ రోజులలో బట్టలపై అమ్మకంపన్ను వేయడం అన్యాయమన్నారు. శ్రీ బరాటం ముత్యాలరావు వందనసమర్పణం చేశారు.

భీమవరం

భీమవరం, ఫిబ్రవరి 23— ప్రభుత్వం వారు బియ్యం, పంచదార వగైరాలపై పన్ను విధించే విషయంలో అయిదవ ఫైనాన్సు కమిషన్ సిఫార్సులను పాటించవద్దని, అలా విధిస్తే వర్తకులకు చాలా ఇబ్బందులు కలుగుతాయని అభిప్రాయపడుతూ స్థానిక క్లాత్ మర్చెంట్స్ అసోసియేషన్ వారు తమ ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. తమ నిరసన సూచకంగా బుధవారంనాడు దుకాణాలు మూసివేశారు.

పెద్దాపురం

పెద్దాపురం, ఫిబ్రవరి 23—ఇటీవల విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్తక సంఘం ప్రతినిధుల మహాసభ ఆదేశాను సారం బట్టలు, పంచదార, పొగాకుపై ప్రభుత్వం అమ్మకం పన్ను విధింపుకు నిరసనగా మొన్న ఇక్కడి వర్తకులంతా షాపులన్నీ మూసివేసి హర్తాళ్ జరిపారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభకు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ ముప్పన రామారావు అధ్యక్షవహించారు.

సభలో సర్వశ్రీ కొత్తా జనార్దనరావు, బచ్చు సన్యాసిరావు, సమయం వీరాజప్రభృతులు ప్రసంగిస్తూ, చిన్నవర్తకులవిషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్నవిధానాన్ని తీవ్రంగా విమర్శించారు. తొలుత శ్రీ బచ్చు రామమోహనరావు స్వాగతం పలికారు. శ్రీ తమ్మిన శ్రీనివాసరావు చివరికో వందనసమర్పణం చేశారు.



చిత్రాలు జిల్లా పరిషత్తు హైస్కూలు హెడ్మాస్టరుగా 26 ఏళ్లు పనిచేసి, ఇటీవల పెటపాలెం బదిలీ అయిన శ్రీ మధుసూదన ప్రసాద్, బదిలీ సందర్భంలో వీరికి భారీఎత్తున వీడ్కోలు, సన్మానం జరిగాయి

కేతవరం పంచాయతీకి కొత్త సర్పంచ్ ఎన్నిక

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 23— కేతవరం పంచాయతీకి కొత్త సర్పంచ్‌గా శ్రీ లోట సత్యనారాయణను మొన్న ఎన్నుకొన్నారు. పంచాయతి ఆఫీసరు శ్రీ సి. వెంకటరెడ్డి ఎన్నికను నిర్వహించారు.

పెక్కు చిన్న పరిశ్రమల స్థాపనపట్ల ఆసక్తి

తక్కువగా కనుపిస్తున్నదని నల్లగొండ జిల్లా అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హుజూరునగరు, ఫిబ్రవరి 23—

జరుగుతున్న కృషి మేరకు, స్థాపించవలసిన చిన్న పరిశ్రమల ఏర్పాటుకు వ్యక్తులు తగు ఆసక్తిని కనపరచడంలేదని, వారు చొరవతో ముందుకు రావలెనని మొన్న నల్లగొండ జిల్లా లఘు పరిశ్రమలశాఖ సహాయాధికారి శ్రీ కె. శ్రీరాంరెడ్డి అభిభాషించారు.

ఇప్పటి వరకు జాతీయ లఘు పరిశ్రమ సంస్థనుంచి 41,102 ల రూపాయల కోత మిల్లులు స్థాపించడానికి మంజూరయినదని. స్టేట్ బ్యాంకి నుంచి రు. 22,600 లను ప్రింటింగు ప్రెస్సుకు, రైసు మిల్లులకు రు. 31,500లు మంజూరయినట్టు సమితి ఎరి[illegible] వర్తకశాఖాధికారి శ్రీ మహమ్మదు యూసుఫ్ తెలియచేశారు.

నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతం హుజూరునగరు తాలూకాలో పెక్కు లఘు పరిశ్రమల స్థాపనకై దరఖాస్తులు స్వీకరించారు.

ఇప్పటివరకు ఖండసారి పంచదార ఫ్యాక్టరీ, ట్రాక్టర్ల సర్వీసింగ్, జనరల్ ఇంజనీరింగ్ పరిశ్రమ, ప్రింటింగ్ ప్రెస్ స్థాపన, కోళ్ళ మిషన్లు స్థాపన, రైసు మిల్లుల స్థాపన, భవన నిర్మాణ పరికరాల తయారీ పరిశ్రమ, సబ్బుల పరిశ్రమ, వక్కపొడి పరిశ్రమలకై దరఖాస్తులను స్వీకరించారు.

ఆయకట్టు అభివృద్ధి కమిటీ

హుజూరునగరు, ఫిబ్రవరి 23— నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు అభివృద్ధికై హుజూరునగరు తాలూకాకు ఆయకట్టు అభివృద్ధి కమిటీని నల్గొండజిల్లా ఆయకట్టు అభివృద్ధి అధికారి ఈ కిందివారితో ఏర్పాటు చేశారు.

మేనేజరు, అగ్రో-ఇండస్ట్రీసు కార్పొరేషన్, మిర్యాలగూడ, భూసార పరిరక్షణ సహాయాధికారి, హుజూరునగరు, సమితి అధ్యక్షులు - హుజూరునగరు, కోదాడు, సమితి బి. డి. ఓ. లు - హుజూరునగరు, కోదాడు. అధ్యక్షులు-భూమి తనఖా బ్యాంకి-హుజూరునగరు. కార్యదర్శి - భూమి తనఖా బ్యాంకి - హుజూరునగర్, కార్యదర్శి - స్థానిక ఆయకట్టు రైతు సంఘం-హుజూరునగరు.

పన్నుల వసూళ్ళు

హుజూరునగరు, ఫిబ్రవరి 23— సమితిలోని 40 పంచాయతీలలోను జిల్లా కలక్టరు ఆదేశానుసారం సమితి విస్తరణాధికారి శ్రీ జి. అచ్యుతరావు చొరవతో మనగాల గణపవరం, బరాఖతగూడెం పంచాయతీలలో నూటికి నూరుపాళ్ళు పన్నులను వసూలు చేశారు.

మిగిలిన అన్ని పంచాయతీలలోను వచ్చే నెలాఖరు నాటికి బకాయిలు లేకుండా చేయవలెనని కృషి సల్పుతున్నారు.

విజయవాడలో నాటికల పోటీలు

విజయవాడ, ఫిబ్రవరి 22— "పద్మభూషణ" శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ద్వితీయ కళా పరిషత్తు వచ్చే ఏప్రిల్ 30 నుంచి మే నెల మూడవ తేదీ వరకు ఇక్కడి మహాంతీపురంలో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నేపథ్యం అధ్వర్యాన జరుగుతుంది

నాటికలు, ఏకపాత్రాభినయం పోటీలను నిర్వహిస్తారు.

పోటీలు కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల వారికి మాత్రమే వర్తిస్తాయి.

దరఖాస్తు ఫారాలు, ఇతర వివరాలకై "కార్యదర్శి శ్రీ రాంపిళ్ళ సూర్యనారాయణ, శివాలయం వీధి, విజయవాడ-1" చిరునామాకు వ్రాయవచ్చు.

వడగండ్ల వానవల్ల పంటల నష్టం

కరీంనగర్ జిల్లాలో రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ విఠల్‌రావు పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23— కరీంనగర్ జిల్లాలో యిటీవల కురిసిన వడగండ్ల వానవల్ల, మేడారం ధర్మపురివద్ద నష్టపడిన పొలాలను, రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఆర్. విఠల్‌రావు గత సోమవారంనాడు సందర్శించారు.

నష్టపడిన రైతులకు తక్కావీ ఋణాల కింద రెండు లక్షల రూపాయలు, బి. ఎం. ఎస్. ఋణాలకింద ఆరు లక్షల రూపాయలు మంజూరుచేసినట్టు శ్రీ విఠల్‌రావు చెప్పారు.

నాలుగువేల ఎకరాలకు సరిపాయే హైబ్రిడ్ జొన్న, పెసలు విత్తనాలు సప్లయి చేయడం ప్రారంభమైనదని కూడా ఆయన చెప్పారు.

పాకలు దెబ్బతిన్నవారికి తాత్కాలిక సహాయం కుటుంబానికి 50 రూపాయలు, దెబ్బతిన్న ఇళ్ళవారికి 15 రూపాయలు చొప్పున కలెక్టరు లోగడే మంజూరు చేశారని, శిస్తు రెమిషన్ విషయం పరిశీలనలో ఉందని ఆయన చెప్పారు.

పర్యటన సందర్భంలో రెవిన్యూ బోర్డు సభ్యుని వెంట కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం, పెద్దపల్లి సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి, సుల్తానాబాద్ సమితి అధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు, ఇతరులు కూడా వున్నారు.

'శ్రీ చెంచురామానాయుడు రాజీనామా ఇవ్వాలి'

కొండా లక్ష్మణ్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 22— ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏమార్చిన రాష్ట్రమంత్రి శ్రీ చెంచు రామానాయుడు రాజీనామా ఇవ్వాలని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ కోరారు.

ఆయన ఒక ప్రకటనచేస్తూ నిష్కల్మషమైన పరిపాలనకు, ప్రజల ఆస్తులకు వ్యతిరేకంగా కాలనీలనే మంత్రిచేసిన చర్యల ఎట్ల కోర్టు వ్యాఖ్యానాలు చేసిందని అన్నారు.

హైకోర్టు చేసిన ఈ వ్యాఖ్యానాలు తీవ్రమైనవిని కనుక, ప్రజాస్వామ్యం, పరిపాలకు న్యాయం చేకూర్చుతూ ఆయన వెంటనే పదవికి రాజీనామా ఇవ్వాలని శ్రీ లక్ష్మణ్ తన ప్రకటనలో సూచించారు.

భవనాలు, భూములపై పన్ను

వరంగల్లు మునిసిపల్ కౌన్సిల్ సుదీర్ఘ చర్చల పిదప నిర్ధారణకాని వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) వరంగల్లు, ఫిబ్రవరి 23—

భవనాలు, భూములపై ఆస్తిపన్ను గురించి మొన్న స్థానిక పురపాలక సంఘం సమావేశంలో సుదీర్ఘమైన చర్చలు జరిపినా చివరకు నిర్ధారించలేనివైనం తెలియవచ్చినది.

మునిసిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశానికి ప్రెసిడెంటు శ్రీ పింగళి ఉమారెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశంలో ప్రశ్నోత్తరాల పిదప భవనాలు, భూములపై ఆస్తిపన్నును నిర్ధారించడానికి చర్చ సుమారు మూడు గంటలు జరిగినది.

వచ్చే సమావేశంలో తిరిగి ఈవిషయాన్ని చర్చించడానికి నిర్ణయించారు.

చర్చలో పురపాలకసంఘం మాజీఅధ్యక్షులు శ్రీ ఆరెల్లి బుచ్చయ్య, సర్వశ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, బక్కి సత్యదేవ్, ప్రభాకర్, సత్యదేవ్ ఆస్తిపన్ను, భవనాల విలువలమీద శాతం పెంచడాన్ని గర్హిస్తూ ప్రసంగించారు.

అభివృద్ధి ప్రాంతాలలో నిర్ధారించిన పన్ను అభివృద్ధికాని ప్రాంతాలలోని పన్ను సమంగా వుండరాదని వారు వాదించారు.

మునిసిపల్ సిబ్బందికి తలనూనె, సబ్బులు, తువాళ్ళను సరఫరా చేయడానికి, పురపాలక సంఘం భవనాల మరమ్మతులకు కొంత మొత్తాన్ని మంజూరు చేశారు.

సిమెంటు రోడ్ల గుంటలను పూడ్చడానికి చొరస్తా నుంచి పాతబీటు బడారు వరకు సిమెంటురోడ్లను వేయడానికి 16వేల రూపాయలను మంజూరు చేశారు.

భూసంస్కరణల అమలుకు ఆందోళన

శ్రీ కృష్ణారావు విజ్ఞప్తి

కరీంనగరం, ఫిబ్రవరి 23— భూసంస్కరణలు సక్రమంగా అమలు జరిగేటట్టు చేయడానికి రైతులు ఐక్య ప్రజాందోళన జరపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ పై. వి. కృష్ణారావు మొన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడికు 50 కిలో మిటర్ల దూరంలో ఉన్న సిరిసిల్లలో జరిగిన ఆరవ ఆంధ్రప్రదేశ్ రైతుమహాసభకు అధ్యక్షత వహిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

స్వాతంత్ర్యం వచ్చిన 23 సంవత్సరాల తరువాత కూడా భారత దేశంలో ఆర్థిక సమానతలు, భూస్వాములఎట్టు పెరిగిందని ఆయన చెప్పారు.

ఆకాశవాణి

బుధవారం, ఫిబ్రవరి 25

విజయవాడ

(మీ 357.1 840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 పొలం పనులు, 7-00 తెలుగులో వార్తలు, 8-15 ఆంగ్లంలో వార్తలు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి 1-30 ఆంగ్లంలోవార్తలు, 1-40 పనిడి ఎంటలు 1-50 తెలుగులో వార్తలు. సా॥ 5-30 మృదంగం, 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 అంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వాద్య బృందం, 6-25 వ్యవసాయదారులకు, 6-30 గేయాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 ఎంటసీమలు, 7-45 భిన్నదృక్పథాలు నాటిక, 8-15 చిత్రతరంగిణి, 9-00అంగ్లంలో వార్తలు,10-00 రూపకం 10-30 అంగ్లంలో వార్తలు, 10-35 జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-25 వందేమాతరం, 6-30 భక్తిరంజని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 వయొలిన్ 7-45 సంకీర్తనం 8-15 అంగ్లంలో వార్తలు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి 1-30 అంగ్లంలో వార్తలు, 1-40 చిత్రసీమ,1-50 తెలుగులో వార్తలు, 2-00 సమాప్తి సా॥5-55ప్రసారవిశేషాలు,6-00 అంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-25 వ్యవసాయదారులకు, 6-30 గ్రామసీమలు, 7-00 తెలుగులోవార్తలు, 7-15 వెలుగుబాట, 7-30 చిత్రసీమ, 7-45 భిన్నదృక్పథాలు నాటిక, 8-45 ప్రసంగం, 9-00 అంగ్లంలోవార్తలు, 9-15 నడుస్తున్న చరిత్ర, 10-35 వాతావరణ సూచన. జనగణమన, ప్రసారస మాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1065) కిలోసై

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లమరోవార్తలు, 6-45 సుగంసంగీత్. 2-00 చిత్రపట్‌సే, 2-10 ఉర్దూలో వార్తలు, 2-30 ఉన్నతవారశాలలకు, 8-00 కన్నడం, 8-45 హిందీలో వార్తలు, 9-00 చిత్రపట్‌సే 9-30 ఉర్దూలో కార్యక్రమం, 10-30 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-30 నేటి కార్యక్రమ వివరణ, 6-40 అంగ్లంలో వార్తలు, 6-45 సంగీతామృతం, 10-55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1-00 స్త్రీలకు, 1-30 చిత్రగానం, 1-40 వాద్యగోష్ఠి సా॥ 5-30 కార్మికులక్రమం, 6-00 విరామ సంగీతం 6-15 కార్యక్రమ వివరణ, 6-30 వాద్యసంగీతం, 6-45 చిత్రగానం, 7-30వ్యవసాయదారులకు, 8-00 నాటిక, 9-00 అంగ్లంలో వార్తలు 9-30 నాటిక, 10-00 చిత్రగానం, 11-00 వార్తలు, 11-00 జన గణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 (మీ 1420 కిలోసై)

ఉ 6-55 వందేమాతరం, మంగళధ్వని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి, 7-30 మద్రాస్ ఎవరె, 8-15 అంగ్లంలో వార్తలు, మ 1-30 అంగ్లంలో వార్తలు, 1-50 తెలుగు వార్తలు,సా॥ 6-00 అంగ్లంలో వార్తలు, 6-05 మద్రాసు ఎవరె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సోపు బుందరం, 8-00 చిత్రగానం 9-00 అంగ్లంలో వార్తలు, 10-30 అంగ్లంలో వార్తలు 10-35 జనగనమణ, ప్రసార సమాప్తి.

పంచాయతి ఉద్యోగుల జీతాల స్థాయిలో తేడా

లొలగింపుకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23— ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ కార్యవర్గం ఈ నెల 14 వ తేదీన సమావేశమై, సూపరింటెండెంట్ల జీతాలు 160-320 నుంచి 200-400 రూపాయలకు మార్చాలని ప్రభుత్వానికి సూచించారు.

హయత్‌నగర్‌లో శ్రీ సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం తమ కోర్కెలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వున్నదనే అభిప్రాయం వెలిబుచ్చారు

తమ కనీస కోర్కెలను మార్చి నెలాఖరు లోపల పరిష్కరించని పక్షంలో ప్రత్యక్ష చర్య తీసుకోవడానికి సమావేశం తీర్మానించింది

సవరించిన జీతాల స్కేలు వ్యత్యాసాలు తొలగించాలని, లోయర్ డివిజన్ గుమాస్తాల జీతాలు 110-200 రూపాయలకు పెంచాలనే వారి కోర్కెలలో ముఖ్యమైనవి.

రహదారుల అభివృద్ధిపట్ల 4వ ప్రణాళికలో ఎక్కువ శ్రద్ధ

కాకినాడవద్ద వంతెనను ప్రారంభిస్తూ ఉప ముఖ్యమంత్రి శ్రీ నరసింగరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కాకినాడ, ఫిబ్రవరి 23—

విద్యుత్, నేద్యపునీటి వనరులకు ప్రభుత్వం ఇదివరకు ప్రాముఖ్యత నిచ్చిందని, పెద్దఎత్తులో రోడ్లవసులకు ఇప్పుడు ప్రాధాన్యత నిచ్చిందని, అందుకోసం చతుర్థ ప్రణాళికలో 18 కోట్లు కేటాయించడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ఇక్కడకు సమీపంలోని పవటల గ్రామంవద్ద కోరింగా సదిపై వంతెనకు ఇటీవల ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఈ వంతెన నిర్మాణానికి 17 లక్షలు ఖర్చు అయింది.

రోడ్లు చెడిపోతే రోడ్లు భవనాల శాఖపై బాధ్యత పెట్టడం దురదృష్టకరమని, నిజానికి అన్ని రోడ

మా తండ్రి గారైన లావు నాగ భూషణం గారు సౌమ్యనామ సంవత్సర మాఘ శు 14లు గురువారం ది.19-2-70 రాత్రి గం. 8-30 లకు స్వర్గస్థులైనారు. 1—3—70 తేదీ ఆదివారం రోజున మా స్వగ్రామం రేటూరులో పెద కర్మ జరుగును గాన తెలియపర్చడమైనది.

ఇట్లు,
లావు నాగమ్యుబాబు,
లావు చంద్రశేఖరబాబు, రేటూరు.

జననం : ఏప్రిల్ 1911

బొమారబ్
శక్తివంతమైనది + ధర తక్కువైనది
బాధ నివారిణి
60 సంవత్సరాలుగా పేరు గాంచి బలమైనది
లడలచే ఉపయోగించబడినది
బామా-అయిల్-రబ్-ఇన్-హేలర్ తలనొప్పి, జలుబు బాధపడ్డవారికి
అమ్మకానికి పో: బాక్సు 516, సర్దారుపుర పో. బాక్సు 16460, బొంబాయి-16

మ్యూరియేట్ పొటాష్ 60% K

సిరిని సమకూర్చే ఎరువు పొటాష్

అత్యధిక పరిపంట దిగుబడికి, హెచ్చులాభాలకు
మ్యూరియేట్ పొటాష్ అనివార్యమైనది



పరి నాట్లకు ముందు

మ్యూరియేట్ పొటాష్ ఎకరానికి 40 కి.గ్రా + అమ్మోనియం ఫాస్ఫేటు లేదా డై అమ్మోనియం ఫాస్ఫేటు కలిపి వాడాలి

నాటిన 3-4 వారాల తర్వాతనూ, 6 వారాల తర్వాతనూ మొత్తం 35—40 కి.గ్రా. మ్యూరియేట్ పొటాష్ కో యూరియా కలిపి వాడిన పొడవైన కంకులు, బరువైన గింజలు, అత్యధిక దిగుబడి వచ్చును.



దేశమంతటా జరిగిన పరిశోధనలలో పొటాష్ పంటలపై వాడుటవల్ల 15 % పంట దిగుబడి పెరిగింది మీరు నేడే పొటాష్ వాడుట మొదలు పెట్టండి.

వివరాలకు
ఇండియన్ పొటాష్ సప్లై ఏజన్సీ లిమిటెడ్
పోస్ట్ బాక్సు నెం 1533 సికింద్రాబాదు

ఇతర దేశాలతో పోల్చితే ఆర్థికాభివృద్ధి సాధనలో భారత దేశం దైన్యస్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— ఆర్థికాభివృద్ధి సాధనలో భారతదేశం జపాన్ కంటె 40 సంవత్సరాలు, బ్రెజిల్‌కంటె 20 సంవత్సరాలు వెనుకబడి వున్నది.

భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్యకు చెందిన ఆర్థిక,శాస్త్రీయ పరిశోధన సంస్థ జరిపిన పరిశీలనలో కొన్ని ఆసక్తిదాయకమైన విషయాలు వెల్లడి అయినాయి.

భారతదేశానికి జపాన్‌కు మధ్యలో అంతరం 1948 నాటికి 29 సంవత్సరాలు మాత్రమే అప్పటినుంచిజపాన్ సాధించిన అపూర్వ ప్రగతి అంతరాన్ని అంత విస్తృతం చేసింది.

గత 20 సంవత్సరాల కాలంలోను ఆర్థికాభివృద్ధి సాధనలో భారత దేశం చేసిన కృషిని 27 దేశాలతో పోల్చి ఈ పరిశీలన జరిపారు

ఇనుము, ఉక్కు ఉత్పత్తిలో భారత దేశం తలసరి ఉత్పత్తి చాలా తక్కువ. ఈ విషయంలో ఇండియాకు 23వ స్థానం లభిస్తుంది. పెక్కు పేదదేశాలు కూడా ఈ విషయంలో ఇండియాకంటె ముందు వున్నాయి.

ఎరువుల ఉత్పత్తిలో కూడా భారత దేశం పెక్కుదేశాల కంటె వెనుకబడి వున్నది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో భారత దేశం స్థాయి పెద్దదే అయితే సంవత్సరానికి 10.7 శాతం అధికోత్పత్తి చేసినప్పటికి తలసరి ఉత్పత్తిలో జపాన్ స్థాయిని అందుకోవడానికి 17 ఏళ్ళు ఎడుతుంది.

భారత దేశంలో 1855 మందికి ఒక ఆస్పత్రి పడకవుండగా, జపాన్‌లో 70 మందికి ఒక ఆస్పత్రి పడక లభిస్తుంది.

రవాణా సౌకర్యాలు, వర్తకార సౌకర్యాలు విషయంలో కూడా అంతే.

మౌలిక విధానాలకు కట్టుబడిన కొత్త కాంగ్రెస్

శ్రీ జగ్‌జీవన్‌రామ్ విశదీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— తమ పార్టీయే నిజమైన కాంగ్రెస్ అని, "కాంగ్రెస్ అని పిలువబడుతున్న మరొక పార్టీ కొద్దిమంది వ్యక్తుల అజమాయిషీల సిండికేటు వ్యూహమే"నని అధికార కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్‌కు చెందిన ప్రాంతీయ కార్యకర్తల ప్రథమ శిబిరానికి ప్రారంభోత్సవంచేస్తూ, కాంగ్రెస్ మౌలిక విధానాలకు, కార్యక్రమాలకు కట్టుబడివున్న పార్టీ మాత్రమే వాస్తవమైన కాంగ్రెస్ పార్టీగా పిలువదగునని, తమ పార్టీ అట్టి ప్రధాన సూత్రాలను అమలు జరపడానికి, సోషలిస్టుతరహా సమాజ స్థాపనకు తీవ్ర కృషి సల్పుతున్నదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

హైదరాబాద్ కాంగ్రెసు మహాసభలో కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ ఎస్. నిజలింగప్ప చేసిన ప్రసంగం, కాంగ్రెస్ విధానాలకు, కార్యక్రమాలకు పూర్తిగా వ్యతిరేకమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

స్వాంత్ర ప్రతిపత్తి గల రాష్ట్రాల ఏర్పాటు

డి, ఎం. కె. ప్రధాన లక్ష్యమని శ్రీ ఎం. కరుణానిధి ప్రకటన

తిరుచ్చి, ఫిబ్రవరి 23 — రాష్ట్రాలకు ప్రాంతీయ స్వతంత్ర ప్రతిపత్తిని సాధించడమే తమ ప్రధాన భావిలక్ష్యమని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రకటించారు.

ఇక్కడ జిల్లా రాజకీయ సదస్సులో శ్రీ కరుణానిధి ప్రసంగిస్తూ, భవిష్యత్తులో కేంద్రంలో స్వతంత్ర ప్రతిపత్తిగల రాష్ట్రాల ప్రతినిధులచే ఏర్పడిన సమాఖ్య నెలకొనగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

తిరుపతిలోని ప్రత్తి మిల్లు యజమానుల విధానాలు ఖండన

జౌళిమిల్లు కార్మికుల నాయకులచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23— తిరుపతి వద్దవున్న వెంకటవలపతి ప్రత్తి మిల్లుల యజమానుల కార్మిక వ్యతిరేక విధానాలను జౌళి కార్మికుల సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ కన్వీనర్లు శ్రీ డి. అప్పయ్య, శ్రీ అమ్ లోక్‌రామ్ నిన్న ఖండించారు.

నిన్న చేసిన ఒక ప్రకటనలో, రెండవ వేతనాల సంఘం అవార్డు అమలు విషయంలో కార్మికులతో చేసుకున్న ఒప్పందాన్ని మిల్లు యజమానులు ఉల్లంఘించారని వారు తెలియజేశారు. యాజమాన్యంపై ఆర్థిక ఆంక్షలు విధించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెసులో శ్రీ శుక్లా పలుకుబడి

ఓటింగ్‌తో తెలుసుకొనాలని శ్రీ జి ఎన్. సింగ్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— మధ్యప్రదేశ్ కాంగ్రెసులో విశ్వాసం ఎంత వున్నదో ఓట్ల ద్వారా తెలుసుకొనాలని తిరుగుబాటు వర్గం నాయకులు శ్రీ జి. ఎన్. సింగ్ నిన్న ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. సి. శుక్లాను కోరారు.

శ్రీ సింగ్ రెండురోజులపాటు ఢిల్లీలో వున్న తరువాత ఒక ప్రకటన చేస్తూ అటువంటివర్య ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వుంటుందని అయన పేర్కొన్నారు.

శ్రీ మన్నత్ పద్మనాభన్ ఆరోగ్య పరిస్థితి

కొట్టాయం, ఫిబ్రవరి 23 శ్రీ మన్నత్ పద్మనాభన్ ఆరోగ్యస్థితిలో మార్పు ఏమీలేదు. అయన ఇంకా అపస్మారకస్థితిలోనేవున్నారు. శ్రీ పద్మనాభన్ వయస్సు 93 సంవత్సరాలు.

మిజోరం, ఉత్తరకచార్ కొండల జిల్లాలు

అస్సాం రాష్ట్రంలో వుండడానికి నిర్ణయం

షిల్లాంగ్, ఫిబ్రవరి 23— స్వయం ప్రతిపత్తిగల మిజోరం, ఉత్తర కచార్ కొండల జిల్లాలు రెండు కూడా అస్సాం రాష్ట్రంలోనే వుండడానికి నిర్ణయించాయి.

నూతనంగా ఏర్పాటుచేసే మేఘాలయ రాష్ట్రంలో చేరకూడదని, అస్సాంలోనే వుండాలని నిన్న జరిగిన ఉత్తర కచార్ కొండలజిల్లా మండలి ప్రత్యేక సమావేశంలో నిర్ణయించారు. ఈ నిర్ణయానికి మండలిలో అనుకూలంగా 15 ఓట్లువచ్చాయి. వ్యతిరేకంగా ఎవరు లేరు.

రెండురోజుల క్రితం మిజోరం కొండల జిల్లా మండలి అస్సాంలోనే వుండాలని అత్యధిక మెజారిటీతో నిర్ణయించింది.

అస్సాం పునర్నిర్మాణం పథకం కింద ఏ రాష్ట్రంలో వుండాలనేది నిర్ణయించే అధికారం ఈ రెండు జిల్లాలకే కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ నిర్ణయానికి జిల్లా మండలిలో మూడింట రెండువంతులు సభ్యులు అనుకూలంగా వుండాలి. మిజో కొండల జిల్లాలో వున్న శాంతి, భద్రతల పరిస్థితి దృష్ట్యా ఈ అవకాశం ఆ జిల్లాకు ఇవ్వలేదు

అధికార కాంగ్రెసుకు అస్సాం లెజిస్లేచర్ పార్టీమద్దతు

గౌహతి, ఫిబ్రవరి 23— అస్సాంశాసన సభలోని 71 మంది కాంగ్రెస్ సభ్యులలోను 69 మంది శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీమతి గాంధీలకు తమ విశ్వాసం ప్రకటిస్తూ సంతకాలు చేసినట్టు అస్సాం ప్రదేశ్ వర్గాల ద్వారా నిన్న ఇక్కడ తెలిసినది

అస్సాం మాజీముఖ్యమంత్రి శ్రీ విష్ణురామ్ మేధీ, ప్రముఖ పార్టీ నాయకుడు శ్రీ దేవేశ్వర్‌శర్మ ఇంతవరకు ఆ పత్రంపై సంతకాలు చేయలేదు

"భారతీయకరణ"

శ్రీమతి తారాకేశ్వరి సిన్హా వ్యతిరేకత

బరోడా, ఫిబ్రవరి 23— జనసంఘం తెచ్చిన భారతీయకరణ నినాదానికి అఖిల భారత ప్రతిపక్ష యువజన కాంగ్రెస్ కన్వీనర్ శ్రీమతి తారకేశ్వరిసిన్హా వ్యతిరేకించారు.

త్రోచ్‌జిల్లా జాంబుసార్‌లో రెండు రోజులనుంచి గుజరాత్ యువజన కాంగ్రెసు సదస్సు జరుగుతున్నది. ఈ సదస్సు నిన్న ముగిసిన సందర్భంలో శ్రీమతి తారాకేశ్వరి ప్రసంగిస్తూ, రాజ్యాంగం గ్యారంటీ ఇచ్చిన హక్కులను అనుభవించే అధికారం మనిషిమనిషికు జన్మతః వున్నదని అన్నారు

భారతీయకరణ నినాదం మన ప్రజా స్వామిక వ్యవస్థకు తగదు కనుక జనసంఘం ఆ నినాదాన్ని విడనాడాలని ఆమె కోరారు.

జపాన్‌కు 20 కోట్ల టన్నుల కాకిరాయి

15 సంవత్సరాలలో ఎగుమతి చేసే ఒప్పందంపై వచ్చే నెలలో సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— జపాన్‌కు 20 కోట్లు టన్నుల కాకిరాయి ఎగుమతికి వచ్చే నెలలో భారతదేశం దీర్ఘకాల ఒప్పందం చేసుకుంటుందని భావిస్తున్నారు.

ఈ ఒప్పందం గురించి కొంత కాలంగా చర్చలు జరుగుతున్నాయి. ఇనికాలు, లోహాల సంస్థ అధ్యక్షులు శ్రీ ఆర్. ఆర్. దాల్ వచ్చేనెల 26 తేదీన ఈ ఒప్పందం కుదుర్చుకోవడానికి టోక్యో వెళ్తారు. వచ్చే సమావేశంలో ప్రధానంగా ధరలను గురించి చర్చలు జరుపుతారు.

ఈ 20 కోట్ల టన్నుల కాకిరాయిని, 15 సంవత్సరాలలో ఎగుమతి చేస్తారు. చివరి సంవత్సరాలలో సంవత్సరానికి 1.7 కోట్ల టన్నుల వరకు ఎగుమతి చేస్తారు.

జపాన్‌కు కాకిరాయి ఎగుమతిచేసే దేశాలలో ఆస్ట్రేలియా తరువాత భారతదేశమే పెద్దది

1969-70లో కాకిరాయి ఎగుమతులు మొత్తం 170 లక్షల టన్నుల వరకు ఉంటుందని భావిస్తున్నారు ఇందులో 105 లక్షల టన్నులు కార్పొరేషన్ ద్వారా ఎగుమతి జరుగుతుందనుకుంటున్నారు.

వచ్చే సంవత్సరంలో 210 లక్షల టన్నుల వరకు పెరగవచ్చునని అంటున్నారు ఇందువల్ల, 100 కోట్ల రూపాయలు విదేశీ మారక ద్రవ్యం సంపాదించ వచ్చునని అంటున్నారు.

(శ్రీ జగ్‌జీవన్‌రామ్ కాంగ్రెసు అధ్యక్ష పదవిని, కేంద్ర ఆహారమంత్రి పదవిని నిర్వహించడంవల్ల మైసూరు పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. శివప్ప 19 వ తేదీన నిశితంగా విమర్శించారు.

పస్తు వ్యవసాయ ముందే పనిగట్టగల యంత్రం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 23— వ్యవసాయ ముందునాడే పనిగట్టగల కంప్యూటర్‌ను ఒక దానిని కనుగొన్నారు కొన్ని సంవత్సరాలలో వ్యవసాయ నిరోధిత దానికి దాక్టరును తొలగించగలదట

కారబ్రిడ్జిలోని పసిఫిక్ ఆసువత్రిలో ఇటువంటి కంప్యూటర్ ఒకటి ఏర్పాటు "టు దేస్ హెల్త్" అన్న చరిత్ర చెప్పిరించింది.

ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి రోగుల జబ్బు వివరాలను అన్నింటిని ఈ కంప్యూటర్ చూచి చెప్తుంటుంది ఇది ఇప్పటికే వివరాలు పట్టి రోగి పరిస్థితిని, అతడు ఎన్నిరోజుల నుంచి బ్రతగగలడో సన్నని అంకాన్ని తేల్చివేస్తుందట.

రోగిని వ్యాధి లక్షణాలను ఒకో అంచ్చులో దాక్టర్లు తెలుపకోలేక పోయినా కంప్యూటర్ మాత్రం స్పష్టంగా చూపుతుందట ఆ విధంగా మందుగానే వచ్చే మృత్యువును నిరోధించడానికి ఇది దాక్టర్లకు తోడ్పడుతుందట

కాలిఫోర్నియా కంప్యూటర్ 13 వేల మంది రోగుల వివరాలను రోజూ క్రమంగా రికార్డు చేయగలుగుతున్నదట.

పొరుగింటి మీనాక్షమ్మను చూశారా
వాళ్ళు ఆయన చేసే ముద్దుముచ్చటు విన్నారా—

చలనచిత్రం శ్రీ రమణచిత్రం
సంక్షిప్తాలు కాంబాబు
భూమిపుత్రుడు శ్రీ పురిపండా అప్పారావు
జ్యోతిమీనాకరావు
తీసినవారు

సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి వుతికితే ఇంకే ఇతర పౌడర్‌తో 2 సార్లు వుతికిన దానికంటె ఎక్కువ తెల్లదనం బట్టకు కలుగుతుంది

ఈ శోధన చేసి చూడండి
2 సమంగా మాసిన వస్త్రంను తీసుకోండి వాటిలో ఒక దానిని ఏ వుతికే పౌడర్‌లోనైనా వుతకండి. తరువాత దానిని మరల వుతకండి
ఇప్పుడు మరియొక దుస్తును ఒక్కసారే వుతకండి సూపర్ సర్ఫ్‌లో (కి పెద్ద చెంచాల నిండుగా అత్యల్పిడు నీళ్లలో అనుకూలం)



సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి వుతికిన వస్త్రము దానికి పోటీయైన ఇతర ఉత్పత్తులలో రెండు సార్లు వుతికిన వస్త్రం కంటె ప్రాముఖ్యంగా అత్యంత తెల్లదనాన్ని కలిగియున్నవని విపులమైన లేబొరేటరీ శోధనలు మరల మరల నిరూపించాయి రెండవ రకమును కోరకండి. భారతదేశమందలి ప్రముఖ బ్రాండ్. సూపర్ సర్ఫ్ అడగండి. (సూపర్ సర్ఫ్ అనే గుర్తుగల ప్యాకెట్లలోను, ప్యాకింగులోను మాత్రమే అమ్మబడుచున్నది.)

సూపర్ సర్ఫ్ అన్నిటికంటె అమిత తెల్లగా ఉతుకుతుంది
(మరే ఇతర తెలుపుచేసే పౌడర్‌నూ చేర్చక్కర్లేదు)

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

HLL-SU 81-145 TL

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 23—

బెంగి 1 కిలోగ్రాము	480-00
10 గ్రాములు	4-85
కొబ్బరికాయలు [1000]	
విజయవాడలో	640-00
పాలకొల్లులో	620-00
అమలాపురంలో	600-00
ధాన్యం (కొత్తవి)	
అక్కుల్లు 75 కి. గ్రా.	40-00
నెంబర్లు	—
బియ్యం	
అక్కుల్లు (కొత్తవి) 100 కి. గ్రా	84-00
నెంబర్లు (పాతవి)	130-00
అపరాలు	
కందులు	93-00
పెసలు	96-00
శనగలు	97-00
పెసరపప్పు	118-00
పెరుశనగకాయ	—
పేరుశనగ పప్పు	—
పేరుశనగ నూనె	444-80

మీ కుటుంబములో ఎవరు ప్యాంట్లు తొడుగుకున్నా, వాటి మీద ఈ లేబుల్ వుండేటట్లు చూడండి. 'శాన్ఫొరైజ్‌డ్'



• SANFORIZED •
REGD TD MK

క్లాక్‌లు, ట్రీ వస్త్రాలు, బెల్ బోటమ్స్, డ్రెయిన్ పైప్స్, డెనిమ్స్, హారెమ్ ప్యాంట్స్ లేక స్లెయిన్ ప్యాంట్స్ పాత పేవన్ ట్రౌజర్‌లు—మీ కుటుంబములో ఎవరు ప్యాంట్లను తొడుగుకున్నప్పటికి. వాటిని ఎవరు కొన్నప్పటికి, ప్రతి జత మీద శాన్ఫొరైజ్‌డ్ లేబుల్ వుండునట్లు వారు చూడవలయును,

ప్రపంచమంతటా ప్రసిద్ధికెక్కి నమ్మకముంచబడిన 'శాన్ఫొరైజ్‌డ్' ట్రేడ్ మార్కు బట్ట తగ్గిపోకుండా వుంటుందని మీకు నమ్మకమైన హామీ, ఎన్నో సార్లు ఉతికి నప్పటికి, నూలు లేక నూలు మిశ్రమములో తయారైన ఈ లేబుల్ గల బట్టలు ఎప్పుడూ తగ్గిపోవు లేక ఆకారము మారిపోక, విగుపు అవవు.

క్లామెట్ ఫిబోరీ & కంపెనీ, ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు ఎస్.ఎ లో స్థాపించబడినది) రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు. శాన్ఫొరైజ్‌డ్ యొక్క యజమాన్యులే వారి చేయబడినవి, రిజిస్టర్ చేయబడినవి. నమూనాలకు అనుగుణంగా వుండుట కై జాగ్రత్తగా పరీక్షించబడ్డ బట్టలకు మాత్రమే రిజిస్టర్డ్ వాడకపుదార్ల వాడకానికి యజమాన్లు అనుమతి నిచ్చుదురు లేక వాడుదురు.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd. Vijayawada
Editor Narla Venkateswara Rao.